నిఖార్సయిన వార్తల నిజరూపం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

ఆదివారం 02-11-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 183 రూ॥ 6.00







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888





- ప్రకృతి కన్నెర్రతో రైతు పడుతున్న అష్ట కష్టాలు
- ఈ ఏడాది రైతుపై పగ పెంచుకొని గండాలు తెచ్చిన కాలం
- అతివృష్టితో తెలంగాణ వ్యవసాయం అతలాకుతలం
- ముందుగా మురిపించి ముఖం చాటేసిన వరణుడు
- తొలకరితో విత్తనాలు చల్లి రైతు నష్టపోయాడు
- ఆలస్యంగా కురిసిన అంతులేని వర్షాలు
- అటు విత్తనాలు, ఎరువుల కష్టాలు

# దెబ్బ మీద దెబ్బ!

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# వరుస విపత్తులతో తెలంగాణ రైతు కుదేలు!



- తీరా పంట చేతికొచ్చే సమయంలో "మోంథా" చెడగొట్టు వానలు
- పొలంలో వున్న వరి ఒరిగిపోయి, వంగిపోయి, రాలిపోయింది
- చేతికందకుండా నీళ్ళలో మురిగి చెడిపోయింది
- కోత కోసి ఆరబెట్టిన వడ్లు కల్లాలలో కొట్టుకుపోయాయి
- పుట్లకొద్దీ వడ్లు కళ్ల ముందు మాయమైపోయాయి
- లక్షల రూపాయల రైతు పెట్టుబడి నీళ్లపాలైంది
- రైతు ఆరు నెలల కష్టం కన్నీటి పాలైంది
- ఈ ఖరీఫ్ పంటలు దుఖాన్ని మిగిల్చాయి!
- తెల్ల బంగారమంతా నల్లని బొగ్గైపోయింది
- వానకు తడిసి రాలి నేలపాలై కొట్టుకుపోయింది
- ఏ పంట చేతికందక రైతుకు అప్పులు మెడకు చుట్టుకున్నాయి
- ప్రభుత్వం ఆదుకుంటే తప్ప బతకలేని పరిస్థితులు దాపురించాయి



హైదరాబాద్, నేటిధాత్రి:

రైతంటే పాలకులకే కాదు, ప్రకృతికి కూడా చిన్న చూపే వుంది. ప్రతిసారి అయితే అతి వృష్టి లేకుంటే అనావృష్టితో రైతు జీవితంతో కాలం ఆటలాడుకుంటోంది. రైతుకు అడుగడుగునా ప్రకృతి పరీక్ష పెడుతోందో..పగ పెంచుకుంటుందో అర్థం కావడం లేదు. దశాబ్దాలపాటు కనికరం చూపించని పాలకులు, కరువును తెచ్చి రైతుల జీవితాలను ఆగం చేసిన వరణుడు వణికిస్తున్నారు. ఏనాడు రైతును కడుపులో పెట్టుకున్న పాలకులు లేరు. ఏనాడు రైతుకు సహకరించిన కాలం లేదు. అయినా రైతు తన భూమిని నమ్ముకొని బతుకుతూనే వున్నాడు. దేశానికి అన్నం పెడుతూనే వున్నారు. తన పొట్ట నిండపోయినా, చేసిన అప్పుల కోసమైనా రైతులు పంటలు పండించాల్సి వస్తోంది. అప్పుల మీద అప్పులు చేసుకోవాల్సి వస్తోంది. భూమిని నమ్ముకున్నందుకు రైతు బాగు పడింది లేదు. కడుపు నిండా తిన్నది లేదు. కంటి నిండా నిద్ర పోయింది లేదు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతుకు ఊరట లభించింది. కొంత మెరుగైన జీవితం మొదలైంది. ఒకనాడు నీళ్లు లేక పంటలు పండక, కరువు రక్కసి కాటేస్తుంటే బతకలేక వలసలుపోయిన తెలంగాణ కటిక దరిద్రం అనుభవించింది. ఆనాడు పాలకులు కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ మేలు కోరలేదు. రాజుల కాలంలో రైతును పీడించుకుతిన్నారు. ప్రజా పాలకులు రైతులను నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారు. ఈ రెండింటికీ పెద్ద తేడా లేదు. కాని రైతు మాత్రం గోస అనుభవిస్తున్నాడు. చుక్క నీరు చూడని తెలంగాణ పచ్చగా మారడం కాలానికి కూడా కన్ను కుట్టినట్లుంది. పంట చేలు పచ్చ కనిపిస్తుంటే కన్ను కుట్టినట్లుంది. అందుకే ఈ సారి రైతును కాలం అరిగోస పెడుతోంది. రైతుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఆరు నెలలు రైతు అనుభవించిన కష్టం అంతా ఇంతా కాదు. ఎప్పుడూ లేని విధంగా మే నెలలో వరణుడు ఊరించాడు. రైతు సంతోషించాడు. ఒక నెల ముందుగానే కాలమౌతోందని సంబరపడ్డాడు. ఆ ఆనందం మిగలకుండా వరణుడు మళ్లీ ముఖం చాటేశాడు. రైతు మీద కన్నెర్ర చేశాడు. మేలో నీళ్లను కురిపించి, జూన్‌లో సూర్యునితో చేతులు కలిపి, నిప్పులు కురిపించాడు. జూన్‌లో కరువు రుచి చూపించాడు. తెలంగాణ వ్యాప్తంగా భూ గర్భ జలాలు అడగంటేలా చేశాడు. రైతుల ఆశల మీద నిప్పులు కురిపించాడు. రైతుకు ఆత్రమెక్కువ. నీళ్లను చూసి ఆగలేడు. నీళ్లు కనిపిస్తే సాగు చేయకుండా వుండలేడు. నేల తల్లికి మొక్కకుండా వుండలేడు. అందుకే మేలో కురిసిన వానలకే దుక్కి దున్ని విత్తనాలు చల్లాడు. ఒక నెల మందుగానే పంట చేతికొస్తుందని సంబరపడ్డాడు. వేలాది రూపాయలు ఖర్చు చేసి భూమి చదును చేయించుకున్నాడు. ఈసారి తెల్ల బంగారం పండించాలని కలలు గన్నాడు. ముఖ్యంగా పత్తి పంట ఉత్తర తెలంగాణలో ఎక్కువ. అందులోనూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పత్తి పంట విరివిగా పండే అవకాశం వుంది. ముందుగా మురిపించిన వానను చూసి పత్తిని సాగు చేశాడు. కాని రైతు ఆత్రం కాలానికి అర్థం కాలేదు. రైతు కష్టం చూసి చలించలేదు. జూన్‌లో ఎండలు కాసి, మొలకెత్తిన మొక్కలను మాడిపోయేలా చేసింది. వేసిన విత్తనాలు పురుగుల పాలు చేసింది. అయినా రైతు కన్నీళ్లను దాచుకొని మళ్లీ కురిసిన వానలకు పత్తి వేశాడు. వరి రైతు ఆలస్యంగానే పంటలు వేశాడు. ఈ రెండు పంటలే కాకుండా మర్చి, ఇతర ధాన్యపు పంటలు కూడా రైతు సాగు చేశారు. వాటికి అవసరమైన ఎరువుల కోసం నెలల తరబడి ఎదురుచూశారు. కాని అందలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఏటా పడిన కష్టాలు ఈసారి మళ్లీ తెలంగాణ రైతులు పడ్డారు. మందు బస్తాలు దొరకలేదు. సమాయానికి అందలేదు. ఎకరానికి అవసరమైన యూరియాను సరఫరా చేయలేకపోయారు. కేంద్రం, రాష్ట్రం మీద, రాష్ట్రం కేంద్రం మీద నెపాలు నెట్టేసుకున్నాయి. రైతును ఆగం చేశాయి. ఓ వైపు వరి వేసి రెండు నెలలౌతున్నా, ఒక్క యూరియా బస్తా అందక పంట పెరడం లేదని బాధపడుతన్నా, ఇచ్చిన వాళ్లు లేరు. రాష్ట్రానికి అవసరమైన ఎరువులు ఎన్నో అనేది రాష్ట్ర ప్రభుత్వం చూసుకోలేదు. అధికారులు నివేదికలు తయారు చేయలేదు. కేంద్రానికి లెక్కలు పంపలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ముందే జాగ్రత్తపడలేదు. ఇది రెండు ప్రభుత్వాల పాపమే. అటు ప్రకృతి ఆవేశం, పాలకుల నిర్లక్ష్యం మూలంగా దిగుబడి సగానికి తగ్గే పరిస్థితి ఎదురైంది. అయినా వచ్చిన పంటే చాలనుకున్న రైతుకు మోంథా తుఫాను రూపంలో సర్వం నాశనం చేసింది. చేతికొచ్చిన పత్తి పంట మూడు రోజుల రికార్డు స్థాయి వానలకు రాలిపోయింది. నీళ్లలో కలిసిపోయింది. తెల్లబంగారం కాస్త నల్లని బొగ్గులా మారిపోయింది. చేళ్లలో నిండిన నీళ్లలో మురిగిపోయింది. ఇంతటి దుస్థితి గతంలో ఎప్పుడూలేదు. కరువు వచ్చిన రోజుల్లో కూడా రైతు ఇంతగా కష్టం ఎదుర్కొలేదు. అప్పుడు పెట్టిన పెట్టుబడి అయినా చేతికొచ్చేది. ఇప్పుడు పెట్టుబడితోపాటు, కష్టం నీళ్లపాలైంది. నీళ్లలో కొట్టుకుపోయంది. తెల్ల బంగారాన్ని నమ్ముకుంటే మహిళల మీద వున్న బంగారాన్ని అమ్ముకొని అప్పులు తీర్చుకోవాల్సిన దుష్టకాలం దాపురించింది. ఇదిలా వుంటే వరి రైతుల కష్టం అంతా ఇంత కాదు. జూలై నెలలో కురిసిన వర్షాలను నమ్ముకొని కొంత మంది ఆలస్యంగా పంటలు వేసుకున్నారు. మేలో పడిన వర్షాలను నమ్ముకొని వరి నాట్లు వేసిన రైతులు ఇప్పటికే ఒకసారి నష్టాన్ని తెచ్చుకున్నారు. ఇప్పుడు మోంథా తుపానుతోపాటు, వరసగా కురిసిన వర్షాలకు మొత్తం పంట చేతికి రాకుండాపోయి కన్నీటి పర్యంతమౌతున్నాడు. ముందుగా వరి నాట్లు వేసిన రైతులు చాల మంది పంటలు కోశారు. కళ్లాలల్లో వడ్లను ఆరపెట్టుకున్నారు. కొంత మంది మార్కెట్లకు తరలించారు. కాని కాంటాలు పెట్టలేదు. తూకాలు వేయలేదు. ప్రభుత్వం ఇంకా కొనుగోలు చేయలేదు. ఒక్కసారిగా ఉరుము లేకుండా వచ్చిన పిడుగులాంటి తుఫానుతో ఆరబెట్టిన వడ్లు కొట్టుకుపోయింది. లక్షలకు లక్షలు చేసిన అప్పులు కనిపిస్తున్నాయి. చేతికొచ్చిన పంట కొట్టుకుపోతుంటే గుండెలు అవిసిపోతున్నాయి. పుట్లకు పట్లు కళ్లముందు కొట్టుకుపోతుంటే చూసి తట్టుకోలేకపోయారు. ఆరు నెలల కష్టం గంగపాలౌతుంటే చూస్తూ గుండెలు బాదుకున్నాడు. కోత కోసిన రైతు గుండె కోతలు మిగులుతున్నాయి. ఇక పంట కోయని రైతు కష్టం అంతకన్నా ఎక్కువైపోయింది. మోంథా తుఫానుకు వరి వంగిపోయింది. పొలంలో నిండిని నీళ్లలో కూరుకుపోయింది. మూడు రోజలు పాటు నీళ్లలో మునిగి మురిపిపోయింది. చేతికి రాకుండాపోయింది. రాలిపోయి కొట్టుకో పోయేది పోయింది. నీళ్లలో ముగినిపోయింది నల్లగా మారిపోయింది. కోతకు కూడా పనికి రాకుండాపోయింది. ఇంతటి కష్టం రైతుకు వస్తుందని ఎవరూ ఊహించలేదు. తుఫానులంటే సహజంగా ఆంధ్రా ప్రాంతానికే పరిమితమనుకునే తెలంగాణకు తుఫాను కూడా రక్కసిలా మారుతుందని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. రికార్డు స్థాయి వానలు కురిసి కుదేలైపోవాల్సి వస్తుందిన కల గనలేదు. ఇటు ప్రజలు, అటు రైతులు అల్లాడిపోయారు. ఇలాంటి పరిస్థితులు కాకున్నా, గతంలో కేసిఆర్ వున్నప్పుడు వచ్చిన అకాల వర్షాల సమయంలో రూ.560 కోట్లు విడుదల చేశారు. ఒక్క రోజులో రైతులను ఆర్థికంగా ఆదుకున్నారు. ఎకరాకు రూ.10 వేలు బ్యాంకుల్లో వేసి రైతు కన్నీటిని కొంత వరకు తూడ్చారు. తర్వాత పంట ఎలా వున్నా కొనుగోలు చేశారు. కాని ఇప్పుడు కొట్టుకుపోయిన పంట ఎలాగా చేతికి రాదు. దానికి లెక్కలు లేవు. పొలాల్లోనే మురిగిపోయిన వరికి చేతికొచ్చేలా లేదు. రైతుకు ఓదార్పు దక్కేలా లేదు. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటుందని ప్రభుత్వం మాత్రం ప్రకటించింది. తక్షణ సాయం కింద రూపాయి అందలేదు. రైతుకు ఓదార్పు ఇంకా దక్కలేదు. ఆదుకుంటారా... నాలుగు రోజులు గడిస్తే అందరూ మర్చిపోతారా? అన్నది చూడాలి. రైతుకు కష్టం వస్తే సాయం చేసే వాళ్లు లేరు. గతంలో తుఫానులు అంటే అందరూ స్పందించేవాళ్లు.ఆంధ్రా రైతులను ఆదుకునే వారు. సినీ వర్గాలు ముందుగా స్పందిస్తూ వచ్చేవి. మోంథా తుఫాను ఏపిపై కరుణ చూపించి, తెలంగాణను కనికరం లేకుండా నాశనం చేసింది.కాని సినీ పెద్దలకు ఈ విపత్తు కనిపించడం లేదు. సాయం చేస్తామన్న మాట ఎక్కడా ఇంత వరకు వినిపించలేదు. తెలంగాణ రైతంటే అంతే..ఎవరికీ పట్టని విగత జీవి అంతే!!




నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025



ఆదివారం 02-11-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 183 రూ॥ 6.00


# తెలంగాణలో పెట్టుబడులు, పెట్టడానికి ముందుకు రావాలి







- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా క్రిస్టోఫర్ కూటర్ బృందం భేటీ.
- ఐటీ, ఫార్మా, ఎయిరోస్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చ
- ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్ కు వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- హైదరాబాద్ లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి పై చర్చ
- హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృందాన్ని కోరిన సీఎం
- హైదరాబాద్ లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని కోరిన సీఎం

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు సీఎం రేవంత్‌రెడ్డి.
ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం భేటీ

అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మౌద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి



మరోవైపు.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.





## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
..శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి రూ. 2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ. 50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.



## భారత ఆర్మీ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు: కిషన్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.
పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రు దేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.



## మరింత దూకపోతున్న హైడ్రా

### మియాపూర్‌లో ఐదంతస్తుల అపార్ట్‌మెంట్ కూల్చేసిన హైడ్రా


హైదరాబాద్, నేటిధాత్రి:
భాగ్యనగరంలో కోట్ల రూపాయల విలువ చేసే మరో ప్రభుత్వ స్థలాల్ని రేవంత్ సర్కారు కాపాడింది. అక్రమ నిర్మాణాల విషయంలో దూకుడుగా వెళ్తోన్న హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తు చేసింది. తన పరిశీలనలో సదరు భవనం, నిర్మాణ స్థలం అక్రమమని తేలడంతో.. వెంటనే కూల్చివేసింది. దీంతో హైదరాబాద్ మియాపూర్‌లోని ఐదంతస్తుల భవనం నేలకొరిగింది.
మియాపూర్‌లోని సర్వే నంబర్ 100లో భారీగా అక్రమ నిర్మాణాలు జరిగాయని గుర్తించించిన ఈ ఉదయం హైడ్రా ఐదంతస్తుల అపార్ట్ మెంట్ కూల్చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి పని పూర్తి చేశారు.

# వైకాపా ఓ పెద్ద ఫేక్ పార్టీ



- వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణలో చంద్రబాబు

సత్యసాయి జిల్లా , నేటిధాత్రి:
వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీకి ఏమీ దొరకటం లేదని.. వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా చేశారు. శనివారం సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారని ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. సాక్షిలో గుండెపోటు అని వస్తే తానూ నమ్మేశానని.. తానెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయని స్పష్టం చేశారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్‌ని దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగేశారని... ఆధారాలు చెరిపేశారని విమర్శించారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారని మండిపడ్డారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యామని చెప్పుకొచ్చారు. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారని విమర్శించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా..? అసలు వారికి పార్టీగా ఉండే అర్హత ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని స్పష్టం చేశారు. రాయలసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశానని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు.
అందుకే నక్సల్స్ అలిపిరిలో తనపై క్లైమోర్‌మైన్స్ పేల్చారని చెప్పుకొచ్చారు. నేరస్తులే రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అండతో నేరాలు చేస్తూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరదీశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారని తెలిపారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా..? అని ఆగ్రహించారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉందని... ఓ ఛానల్ కూడా ఉందని... కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి తమకు ఛానల్ లేదని, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపైనా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఓ లేఖ రాస్తానని చెప్పుకొచ్చారు. పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మరో ఘటనలో కమ్మ కాపు మధ్య కుల విద్వేషాలు రగిల్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్లు నిద్రలేస్తే చాలు దుష్ప్రచారానికి తెగబడుతూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి రోజూ తమ ప్రభుత్వంపై బురద వేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇక ఏమాత్రం ఉపేక్షించబోనని... అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయని... అన్నిటినీ బయటపెడతామని హెచ్చరించారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో జగన్ అండ్ కో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.





## ప్రభుత్వం ఆదుకుంటుంది

- తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి
- క్షతగాత్రుకలు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

అమరావతి, నేటిధాత్రి:
శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కార్తీక మాసంలోని ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను.. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం.. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశర చేసింది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చారు. ఇక, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచిస్తున్నాను.. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి.. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతో పాటు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.




- అత్యంత దుర్భర పేదరిక నిర్మూలన
- వివిధ కార్యాక్రమాల ద్వారా దీనిని సాధించాం
- కేరళ అవరణ దినోత్సవం సందర్భంగా సిఎం ప్రకటన
- అసెంబ్లీలో విజయన్ ప్రకటన...నిరసనగా విపక్షం వాకౌట్

## దారిద్ర్యరహిత రాష్ట్రంగా కేరళ

తిరువనంతపురం, నేటిధాత్రి:
దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి

12లో

## కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా




- దేశానికి గౌరవం తెచ్చన ఘనత నాది
- నిజాలు తెలుసుకోకుండా విమర్శలా: అజారుద్దీన్

హైదరాబాద్, నేటిధాత్రి:
కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలునని మంత్రి అజారుద్దీన్ ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు. తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ.. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ఎవరైనా తెలుసుకోవాలన్నరు. విమర్శలు చేయడం కాదు..నిజాలు కూడా తెలుసుకోవాలన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను ర్గెట్ చేసిందని ఆరోపించారు. మంత్రిగా జూబ్లీహిల్స్‌లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమాన కరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

## అసమర్థ పాలనకు నిదర్శనం

### కూటమి ప్రభుత్వ వైఫల్యంగా విమర్శలు



అమరావతి, నేటిఆధాత్రి:
శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విచారకరం.. మీడియాలో సమాచారం మేరకు 10 మంది వరకు మరణించారని తెలుస్తోంది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలి.. సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మా పార్టీకి చెందిన నాయకులను ఆదేశించాను.. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మరణించారు.. అలాగే, సింహాచలంలో జరిగిన దుర్ఘటనలో మరో ఏడుగురు మరణించారు.. ఇప్పుడు కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట కారణంగా ఇప్పటి వరకూ 10 మంది మరణించారని మీడియా ద్వారా సమాచారం వస్తోంది అని జగన్ అన్నారు. ఇక, ఈ 18 నెలల కాలంలో వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నది అర్థం అవుతోంది అని మాజీ సీఎం జగన్ పేర్కొన్నారు. పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ భక్తుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు.. చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనం ఇది అని విమర్శించారు. ఇకనైనా కళ్లుతెరిచి తప్పులను సరిదిద్దుకోవాలని తెలిపారు.



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 02-11-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 183 రూ॥ 6.00


21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

**చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”**

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో “20 మైలు రాళ్లు ” దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **“21 వ వసంతం”** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## “నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999


Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# సామాన్య కుటుంబ నుండి క్రేన్ యజమాని గా మారిన మొయిజ్




**జహీరాబాద్, నేటిధాత్రి:**

క్రేన్ డ్రైవర్‌గా పనిచేసి యజమానిగా ఎదిగిన ఒక రైతు బిడ్డ గురించి ప్రత్యేకంగా ఒక వార్త అందుబాటులో లేదు, అయితే డ్రైవర్‌గా పనిచేసిన ఝరాసంగం మండల కుప్పా నగర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ మొయిజ్ యజమానిగా ఎదిగిన వ్యక్తు ఉన్నాయి. ఉదాహరణకు, కుప్పా నగర్కు చెందినహొమొహమ్మద్ మొయిజ్హొఅనే యువకుడు, మొదట్లో క్రేన్ డ్రైవర్ గా తొక్కేవాడు, కానీ తరువాత లక్షల రూపాయల విలువైన రెండు క్రేన్ యజమానిగా ఎదిగాడు. అతను పదవ తరగతి మాత్రమే చదువుకున్నప్పటికీ, తన కుటుంబ పోషకానికి ఆలోచనతో రెండు క్రేన్లు తెచ్చి యజమాని అయ్యాడు ఎవరికైనా రెంటు కావలసినవారు ఈ సెల్ నెంబరుకు 9550653577 సంప్రదించగలరని కోరారు,

# పత్తి ఏరేందుకు కూలీల కొరత..కూలీలు దొరుకుతలే...!

**జహీరాబాద్, నేటిధాత్రి:**




జహీరాబాద్ నియోజకవర్గంలో ఆయా మండల ఝరాసంగం మొగుడంపల్లి కోహిర్ న్యాల్కల్ గ్రామాలలో పత్తి ఏరేందుకు కూలీలు ఇతర నుంచి కూలీలను వలసకు తీసుకొచ్చి పనులు చేయిస్తున్నా రు. వారు సైతం అనుకున్న స్థాయిలో దొరకకపోవ డంతో పత్తి రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వలస కూలీలతో పనులు చేయించడం వల్ల వారికి స్థానికంగా నివాసాలు ఏర్పాటు చేసి ఇతరత్రా సౌకర్యాలు ముందుగానే సమకూర్చాల్సి ఉంటుంది. దీంతో పత్తి రైతులకు ఖర్చులు తడిసిమోపడవుతున్నా యి. ఏటా జిల్లాలో పత్తి పంట సాగు గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కూలీల కొరత వల్ల కొందరు రైతులు పత్తి జోలికి వెళ్లడం లేదు. ఓ వైపు కూలీల సమస్యలు మరోవైపు వర్షాలు, రోజు కురుస్తున్న వర్షాలతో మునిగిన పంటలు ఇవన్నీ పత్తి రైతుల ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సరైన దిగుబడి లేక పెట్టిన పెట్టుబడి సైతం చేతికొచ్చే పరిస్థితి కనిపించడంలేదు. పత్తి పంటను నమ్ముకు న్నరైతులు ప్రస్తుత పరిస్థితుల్లో వలస కూలీల ఆర్థిక భారాన్ని భరించడం తప్ప చేసేదేమీలేదు..

## అడ్వాన్స్ ఇస్తేనే..




పత్తి ఏరేందుకు వలస కూలీలకు అడ్వాన్స్ ఇస్తేనే పనులకు వస్తున్నారు. ఏపీ నుంచి అనంతపురం, శ్రీకాకుళం, కర్నాటక ప్రాంతం నుంచి వలస కూలీలను తీసుకొస్తున్నారు. వారికి గుడారాలు, నిత్యావసర సరుకులకు అవసరమైన డబ్బు ముందే ఇవ్వాల్సి ఉంటుంది. అలా ఇస్తేనే ఒప్పందం ప్రకారం కూలీలు పనులకు వస్తున్నారు. ఈ భారం అంతా రైతులపై పడడంతో పాటు దిగుబడి తగ్గి గిట్టుబాటు కావడం లేదని బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు.

# ఎస్టిపిపి బ్రాంచ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన డి.పంతులా




**జైపూర్, నేటిధాత్రి:**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో శుక్రవారం సిఎంఓఎఐ జనరల్ బాడి మీటింగ్,జనరల్ మేనేజర్ అధ్యక్షతన జరిపించారు. ఈ సమావేశంలో లో జనరల్ సెక్రటరీ సంతోష్ ఇదివరకు జరిగిన కార్యక్రమాలను జరగబోయే కార్యక్రమాలను గురించి వివరించారు. తదుపరి జిఎం ఎస్టిపిపి ఎం.నరసింహారావు,జీఎం(పిసిఎస్) (ఓ&ఎం) మదన్మోహన్ ఆదేశాల మేరకు ఖాళీగా ఉన్న ప్రెసిడెంట్,వైస్ ప్రెసిడెంట్,జాయింట్ సెక్రటరీ పదవులకు నామినేషన్ కోరడమైనది. దీనికి అధికారుల సంఘం సభ్యులందరూ సిఎంఓఎఐ ఎస్టిపిపి బ్రాంచ్ ప్రెసిడెంట్ గా డి.పంతులా ని ఏకగ్రివంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా జనగామ శ్రీనివాస్ ని,జాయింట్ సెక్రటరీ గా శ్యామల ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ ధారావత్ పంతులా మాట్లాడుతూ.. అధికారుల సంఘం సభ్యులకి ఎస్టిపిపి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే కాలంలో అందరి సహాయ,సహకారాలతో సెంట్రల్ కమిటి సభ్యులతో,యాజమాన్యాన్ని సమన్వయ పరుస్తూ పెండింగ్ లో ఉన్న పనులను, ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను సాధించుకోవడానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ఎస్టీపీపీ ఈడి సిహెచ్.చిరంజీవి,జిఎం ఎస్టిపిపి ఎం.నరసింహారావు,జీఎం(పిసిఎస్) & (ఓ&ఎం)మదన్మోహన్,ఏజిఎం (ఫైనాన్స్)మురళీధర్,డిజిఎం (సివిల్) ఆజాజుల్లా ఖాన్,డీజీఎం(పర్సనల్),డి కిరణ్ బాబు,కార్యవర్గ సభ్యులు డి.పంతులా,సంతోష్ కుమార్,జనగామ శ్రీనివాస్,అప్పారావు,రమేష్,శ్యామల,మోబిన్ పాల్గొన్నారు.

# మహా లక్ష్మి అమ్మవారి పూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్





**జహీరాబాద్, నేటిధాత్రి:**

జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల జె.కె కన్స్ట్రక్షన్ లో శ్రీ లక్ష్మీ అమ్మవారి పూజ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న శాసనసభ్యులు సభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి ఆత్మ చైర్మన్ విజయకుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ లు వెంకటేశం నరసింహ గౌడ్ యువ నాయకులు మిథున్ రాజ్ తదితరులు.

# మైనార్టీలకు మంత్రి పదవి దక్కకుండా అడ్డుకునేందుకు బీజేపీ బీఆర్ఎస్ కుట్ర

**జహీరాబాద్, నేటిధాత్రి:**



జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకులు సంగారెడ్డి జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ వసీమ్ మాట్లాడుతూ మైనార్టీలకు మంత్రి పదవి దక్కకుండా అడ్డుకునేందుకు బీజేపీ కుట్రలు దేశ కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప క్రికెటర్ అజారుద్దీన్ అలాంటి వ్యక్తికి రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తుంటే బీజేపీ,బీఆర్ఎస్ కలిసి అడ్డుకోవాలని చూస్తున్నాయి ఈ కుట్రలో భాగంగానే ఎన్నికల కమిషన్ కు బీజేపీ ఫిర్యాదు బీఆర్ఎస్ కు లాభం చేకూర్చడమే బీజేపీ లక్ష్యం మైనార్టీ అనే ద్వేషంతోనే అజార్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకునే కుట్ర పన్నుతున్నారన్నారు,

# అంగ వైకల్యం శరీరానికే, మనోధైర్యానికి కాదు: నర్సింలు

**జహీరాబాద్, నేటిధాత్రి:**



జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని కె పెతినిక్ హెూటల్ లో కొనిటీ నర్సింలు ఎం.ఏ (తెలుగు), ఎల్.ఎల్.బి పూర్తి చేసిన సందర్భంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ జేఏసీ జహీరాబాద్ చెర్మెన్ డా. పెద్ద గొల్ల నారాయణ, నర్సింలును సన్మానించి, "అంగ వైకల్యం శరీరానికే గానీ, మనోధైర్యానికి కాదు" అని అన్నారు. చిన్నప్పటి నుంచీ అంగ వైకల్యంతో బాధపడుతున్నా, విద్యాప్రేమ, పట్టుదలతో నర్సింలు రెగ్యులర్ డిగ్రీ, ఎం.ఏ తెలుగు, ఎల్.ఎల్.బి. విద్యను విజయవంతంగా పూర్తి చేశారని, ఆయన యువతకు ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు బీసీ జేఏసీ, జాగో తెలంగాణ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాతు గాయపడి రాం దాస్ పరామర్శించిన ఎమ్మెల్యే డిసిఎంఎస్ చైర్మన్

**జహీరాబాద్, నేటిధాత్రి:**




కోహీర్ మండల మాజి జెడ్పీటీసీ రాం దాస్ ప్రమాదవశాతు గాయపడి , ప్రైవేట్ ఆసుపత్రి లో చేరి కోలుకున్నారు విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, యువ నాయకులు మిథున్ రాజ్ ,ప్రభు పటేల్ ,నాగన్న ,సత్తార్ మియా , జహీరాబాద్ లోని వారి నివాసానికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకుంటారు అని మనోధైర్యన్ని కల్పించారు,

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

**భూపాలపల్లి, నేటిధాత్రి:**




భూపాలపల్లి రూరల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి రాంపూర్ గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా లబ్ధిదారులతో అదనపు కలెక్టర్ మాట్లాడి ఇళ్ళ నిర్మాణ పనులు పురోగతిని, గృహ నిర్మాణ బిల్లుల చెల్లింపు వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి అర్హుడికి సొంత గృహం అందించే కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు సమన్వయంతో పనిచేయాలని విజయలక్ష్మి సూచించారు, అంతేకాక ప్రాథమిక పాఠశాల అంగన్వాడి సెంటర్లను కూడా తనిఖీ చేసి లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తరుణి ప్రసాద్ ఎంపీఓ నాగరాజు పంచాయతీ కార్యదర్శి దేవేందర్ ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గుడా డివిజన్‌లో ఇంటింటా ప్రచారం



## తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్, నేటిధాత్రి:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్ గుడా డివిజన్‌లోని 253,254,255,256,257, 258 బూత్ లో నిర్వహించిన ఇంటింటా ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే వీర్లపల్లీ శంకర్, బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి.శ్రీకాంత్ గౌడ్,సిని నటుడు సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,యువ నాయకుడు,ప్రజా సంకల్పంతో నిండిన నవీన్ యాదవ్ గారిని గెలిపించడం అత్యంత కీలకమనితెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక నాయకులు,మహిళలు,యువత మరియు ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ముగ్గురి




**మహాదేవపూర్, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం లోగంజాయి కేసులో ముగ్గురు యువకులను మహాదేవపూర్ పోలీసులు పట్టుకున్నారు. మండలం లోని మహాదేవపూర్, ఎడపల్లి , బ్రాహ్మణపల్లి కు చెందిన ముగ్గురి యువకులను శుక్రవారం రోజున పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు ఎడపల్లి గ్రామ శివారు సమీపంలో అనుమానాస్పదంగా బైక్ పై దెబ్బ రాజకుమార్, శీలం పూర్ణచందర్, కూనరపు రంజిత్ కుమార్ లు ముగ్గురు యువకులు కనిపించగా పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకోవడం జరిగిందని వారిని విచారించగా గంజాయి తాగుతున్నామని తెలుపడం జరిగిందని అన్నారు. జల్సాలకు అలవాటు పడి గంజాయి తాగడం ద్వారా స్నేహితులుగా మారినట్లు తెలిపారు. వారు గంజాయిని తాగుటకు మరియు గంజాయి తాగడం అలవాటు ఉన్న వ్యక్తులకు అమ్మడానికి ఉపయోగిస్తున్నటు తెలిపినారు. వీరి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయిని, స్పెండర్ బైక్ ను స్వాధీనము చేసుకోవడం జరిగింది. నిందితులన చాక చక్యంగ పట్టుకున్న మహాదేవపూర్ పోలీస్ కానిస్టేబుల్ కిరణ్, విజయ్, అనంత్ మరియు ఐడి పార్టీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ రాజు ని సిఐ వెంకటేశ్వర్లు అభినందించారు. అనంతరం మాట్లాడుతూ యువత గంజాయి మరియు ఇతర చెడు వ్యాసనాలకు వెళ్తే కఠిన చర్యలు తిసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్, శశాంక్ లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2నవంబర్ న మార్కెట్ బందు



**పరకాల, నేటిధాత్రి:**

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో దద్వాయిగా పనిచేస్తున్న కామరెడ్డిపల్లికి చెందిన బర్గెల రాజయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో మరనించిగా 2నవంబర్ న రోజున కార్మికులు వ్యవసాయ మార్కెట్ బందుకు పిలువునిచ్చారు. అందుకు సహకరించాలని సూపర్వైజర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాద్వాయ్ యూనియన్ అధ్యక్షులు కన్నూరిప్రభాకర్,ఉపాధ్యక్షులు కొమ్ముల శ్రీనివాస్,పసుల సదనందం,కొమ్ముల సది, రవీందర్,సత్యనారాయణ స్వామి,అశోక్,కోకిల శంకర్, డబ్బా రాజయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

# '3, 750 ఎకరాల్లో పామయిల్ సాగు లక్ష్యం'




**జహీరాబాద్, నేటిధాత్రి:**

జహీరాబాద్ నియోజకవర్గ మెగడంపల్లి మండలం గోడిగారిపల్లిలో శనివారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పామయిల్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. జిల్లా ఉద్యాన అధికారి పండరి, ఏవో హన్మద్దీన్, ఏఈవో సరస్వతి, అయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పామయిల్ పంట ప్రాధాన్యత, మెరుగైన సాగు పద్ధతులు, ప్రభుత్వ సబ్సిడీ పథకాల గురించి అధికారులు రైతులకు వివరించారు. ఈ ఏడాది జిల్లాలో 3,750 ఎకరాల్లో పామయిల్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

# హైకోర్టు జడ్జిలను కలిసిన పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు




**పరకాల, నేటిధాత్రి:**

శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 10o2 నూతన జిల్లా కోర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా హైకోర్టు జడ్జిలు జస్టిస్ వేణుగోపాల్ రావు,నామవరపు రాజేశ్వర్ రావులను పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెండల భద్రయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా జడ్జి సీహెచ్ రమేష్ బాబు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారి,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ కారే,అధికారులు న్యాయవాదులు పాల్గొన్నారు.

neti_dhatri | Netidhatri TV | netidhatri | Netidhatri News | 2-11-2025 | నేటిధాత్రి

# మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రయాణం...



**తంగళ్ళపల్లి ,నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల నుండి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ తరలివెళ్లిన నాయకులు. ఈ సందర్భంగా ఈరోజు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ . పిలుపుమేరకు దళితుల ఆత్మ గౌరవ. నిరసన ర్యాలీకి. హైదరాబాద్ కి రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ పి. విహెచ్పీఎస్. వారి ఆధ్వర్యంలో నాయకులందరూ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కొన్ని దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం చేస్తున్నామని. వాటికి అనుగుణంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్న ఇంకా ప్రకటించకపోవడం బాధాకరమని. మా అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు దళితుల ఆత్మ గౌరవ నిరసన ర్యాలీకి తరలి వెళ్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎమ్మార్పీఎస్. నిరసనకు వెళుతున్న వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ మాదిగ. ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపల్లి రాకేష్ మాదిగ. దొబ్బల ఆనంద్. ఎమ్మార్పీఎస్ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు సవనపల్లి బాలయ్య. వీహెచ్పీఎస్ మండల కన్వీనర్ మునిగేశంకర్. ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లారపు నరేష్. మురాయిపల్లి భూమరాజు. గస్కటి కళ్యాణ్. జింక శ్రీధర్. బాలయ్య పోచయ్య ఆరేపల్లి బాబు. వీరందరూ కలిసి నిరసన ర్యాలీకి వెళ్లడం జరిగింది

# సోయాబిన్ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డీసీఎంహెచ్ చైర్మన్

- డీసీఎంహెచ్ చైర్మన్. మల్కాపురం శివకుమార్.
- శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు.



**జహీరాబాద్, నేటిధాత్రి:**
సంగారెడ్డి జిల్లా నాఫెడ్ వారిచే మార్కుఫెడ్ వారి ఆధ్వర్యంలో సోయబీన్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు. ఏడాకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో సోయబీన్ కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే మాణికరావు. మరియు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్. ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలు 5328/ రూపాయలు. కావున రైతులు దళారుల వద్దకు తీసుకోనిపోయి మోసపోకుండా రైతులు సోయబీన్ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఇట్టి అవకశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ కాంతమ్మ , ఏడాకులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మరియు మాజీ రైతు బంధు ఆధ్యక్షులు ప్రభు పటేల్, ఏడాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రభుపటేల్. సొసైటీ డైరెక్టర్లు అనాంత్ రామ్ గౌడ్, శ్రీనివాస్, రాంచందర్. అగ్రికల్చరల్ ఏవో వెంకటేశం ఏఈఓ వేద రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు,

# నష్టపోయిన రైతులను రైతులను ఆదుకోవాలని తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన భాజపా నాయకులు



**కరీంనగర్, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రామడుగు మండల కేంద్రంలో తహశీల్దార్ కి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈసందర్భంగా మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ మాట్లాడుతూ మోంథ తుఫాన్ ప్రభావంతో అకాల వర్షాల కారణంగా మండలంలోని రైతుల పంటలు నష్టపోయి, కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు మొదలుపెట్టక అనేక రైతుల ధాన్యం తడిసిపోయి, వరదల్లో కొట్టుకోపోవడం, వరి, మొక్కజొన్న, పత్తి రైతులు కూడా పంటలు దెబ్బతిన్నాయని, వెంటనే నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్, కారుపాకల అంజిబాబు,మండల కార్యదర్శి గుంట అశోక్, యువ మోర్చా మండల అధ్యక్షులు దుర్శెట్టి రమేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొమ్మకంటి భాస్కర్ చారి, సీనియర్ నాయకులు కట్ట రవీందర్, షేవెళ్ల అక్షయ్, మాదం శివ, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల రాజు, బూత్ కమిటీ అధ్యక్షులు ఉత్తేమ్ కనుకరాజు, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# కోర్టు భవనానికి వర్చువల్ గ శంకుస్థాపన

- ప్రతి పౌరుడికి న్యాయం అందిచడమే లక్ష్యం
- హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్




**భూపాలపల్లి, నేటిధాత్రి:**
రాజ్యాంగంలోని 21 వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో నిర్మించ తలపెట్టిన 10 ం 2 కోర్ట్ భవనానికి శనివారం వర్చువల్ గా వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్.పి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరిడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్తకు ఉందని వారు తెలిపారు. అంతకుముందు 6 ఇన్ క్లయిన్ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ వేణుగోపాల్ జస్టిస్ ఎన్. రాజేశ్వర్ రావు హాజరైయారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్ రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్.పి. కిరణ్ ఖరే, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ లు హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. సర్వమత ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందిచదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపధ్యం వున్నా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని గారు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గల్లంతయిన కృష్ణ మృతదేహం లభ్యం..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మేనేరు. వంతెనపై గత గురువారం రాత్రి.రెండు రోజుల క్రితం మానేరు వంతెన పై.దూకి. ఆత్మహత్య చేసుకోవడంతో. అతడి మృతదేహం కోసం గాలించడం జరిగిందని.లభ్యం కాకపోవడంతో. ఎస్టి. ఆర్. ఎఫ్.ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి మానేరు వాగులో.గాలించడంతో. ఈరోజు ఉదయం. కృష్ణ మృతదేహం లభించడంతో బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతునికి సంబంధించి. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు అన్ని కోణాల్లో పరిశీలించి తగిన దర్యాప్తు చేస్తామని. తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.

# శేఖపూర్ లో వీధి కుక్కల బెడద పిల్లల భద్రతపై ఆందోళన



**జహీరాబాద్, నేటిధాత్రి:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం శేఖపూర్ గ్రామంలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరగడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి, బయట ఆడుకోవడానికి భయపడుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని శేఖపూర్ గ్రామస్తులు శనివారం సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో పూజారి మృతి



**మహాదేవపూర్, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండల కేంద్రంలొని అంబటిపల్లి గ్రామ అమరేశ్వర ఆలయంలో పూజారిగా విధులు నిర్వహిస్తున్న గోదపర్తి నాగరాజు శర్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శుక్రవారం రోజున చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మహాదేవన్ నుండి అంబర్ పెల్లికి వెళుతుండగా సూరారం రైతు వేదిక ప్రాంతంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలుపుతూ అతని వెంట ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బానోతు సారంగపాణి.



**నల్లబెల్లి, నేటిధాత్రి:**
రుద్రగూడెం గ్రామ బిఆర్ఎస్ నాయకుడు అంబరగొండ సుమలత-రాజు దంపతుల కుమార్తె మనిషా-అజిత్ వివాహ వేడుక గిర్ని బావి ఫంక్షన్ హాల్ లో జరగగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జయంతి వారి వివాహ వేడుకలలో ప్రముఖ న్యాయవాది



**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా రాజనగరం అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర ఆర్ జి గార్డెన్ లో శనివారం జరిగిన శ్రీమతి జయంతి సునిత శ్రీనివాసులు శెట్టి కుమారుడు మణిదీప్ లలిత సోనాలిక తో జరిగిన వివాహ వేడుకలలో వనపర్తి ప్రముఖ న్యాయవాది పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు అయిత కృష్ణ మోహన్ కుటుంబ సభ్యులు ప్రముఖ వ్యాపారి గోకారం రాజు జర్నలిస్ట్ లు పోలిశెట్టి బాలకృష్ణ పోలిశెట్టి సురేష్ ఈపూరి వెంకటేష్ 33 వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల్ నూతన వధూవరులను ఆశీర్వదించారు

# కలగానే మిగిలిన సింగరేణి కార్మికుల సొంతింటి కల

- సింగరేణిలో మెడికల్ బోర్డు సమస్య తీవ్రంగా ఉంది
- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
స్ట్రక్చర్ మీటింగ్లో యాజమాన్యం అంగీకరించిన సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. సింగరేణిలో 2014 నుండి 2023 వరకు కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగులు జరగలేదని, రాజకీయ జోక్యంతోనే కార్మికులకు సంబంధించిన ప్రకటనలు చేసేవారని అన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం వివిధ స్థాయిలో స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించడం జరిగిందని అందులో కొన్ని యాజమాన్యం పరిష్కరించిన పూర్తిస్థాయిలో అమలు పరచడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. కార్మికుల సొంతింటి పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి దానికి కమిటీ వేసి కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. కోల్ ఇండియా మాదిరిగానే పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించాలని కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం సింగరేణిలో మెడికల్ బోర్డు సమస్య తీవ్రంగా ఉందని 9 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 6న అన్ని డిపార్ట్మెంట్లలో మెమోరండాలు నిరసన, ధర్నా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 8న జిఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలను కలుపుకొని దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. 8 తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలవడం జరుగుతుందని సమస్యలను వారికి వివరించి పరిష్కరించకుంటే కార్మిక సంఘాలు ఐక్యంగా ఏర్పాటు చేసి సమ్మెకు పిలుపు నివ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 6, 8న జరిగే ధర్నా, నిరస నలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాజ్ కుమార్ కార్మికుల కు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి గురుజపల్లి సుధాకర్ రెడ్డి, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎక్స్గ్రేషియా ప్రకటించాలి
- బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టిరామకృష్ణ



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్య క్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పత్తి, మొక్కజొన్న, మరియు వరి పంటలు తీవ్ర నష్టాన్ని చవి చూశాయి. పంటలు నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశె ట్టి రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రైతు కష్టానికి విలువ ఇచ్చే ప్రభు త్వం కావాలి కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మాటలకే పరిమితమైపో యింది. వేలాది ఎకరాల్లో పంటలు నాశనం అయినా, ఇప్పటివరకు ఎలాంటి పంట నష్ట నివారణ చర్యలు తీసు కోలేదని ప్రభుత్వం రైతుపై చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని తెలిపారు. బిజెపి తరపున డిమాండ్లు ప్రతి నష్టపోయిన రైతుకు నష్టపరిహారం తక్షణం ప్రకటించాలి, పంట బీమా పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి,రాబోయే పంట సీజన్ కోసం విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలి, నష్టపోయిన గ్రామాలను సర్వే చేయించి మండలాన్ని దుర్భట ప్రభావిత మండలంగా గుర్తించి రాష్ట్ర బృందం ద్వారా అంచనా వేయించాలి.ప్రభుత్వం స్పందించకపోతే, బిజెపి రైతులతో కలిసి రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. రైతు అన్నదాత అతనిని రక్షించడం ప్రభుత్వ ధర్మం. ఈ ధర్మాన్ని విస్మరించిన ప్రభుత్వా నికి రైతులు తగిన గుణపాఠం చెబుతారు. బిజెపి ఎల్లప్పుడూ రైతు పక్షానే ఉంటుందని రైతుల కష్టాన్ని గుర్తించని ప్రభుత్వం, ప్రజల కష్టాన్ని ఎలా గుర్తిస్తుందని తెలపడం జరిగింది.

# సూరే వారి వివాహ వేడుకలలో 33 వ వార్డు మాజీ కౌన్సిలర్



**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి పట్టణంలో ఎంబి గార్డెన్ లో శ్రీమతి సూరే భాగ్యలక్ష్మి సూరే భాస్కర్ కుమారుడు రాఘవేంద్ర సాయి చంద్రిక తో జరిగిన వివాహ వేడుకలలో 33 వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల్ కాలూరి శ్రీనివాసులు శెట్టి సీనియర్ జర్నలిస్ట్ లు పోలిశెట్టి బాలకృష్ణ పోలిశెట్టి సురేష్ 33 వ వార్డు ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ మేరకు 33 వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల్ వివాహ వేడుకలకు దగ్గరుండి ఏర్పాట్లు చేయించి సహకారం అందించారు. ఈ మేరకు కాలూరి భాస్కర్ కాలూరి శ్రీనివాసులు శెట్టి ఒక ప్రకటనలో తిరిమల్ కు కృతజ్ఞతలు తెలిపారు

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి






- బిజెపి పార్టీ పక్షాన వినతి పత్రం అందజేత

**సిరిసిల్ల, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ ని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కురిసిన అకాల వర్షం కారణంగా వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసినందున వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదు కాబట్టి రైతులకు టార్పాలిన్ కవర్లను ప్రభుత్వం ద్వారా అందజేయాలని, మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులకు నష్టం కాకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ పక్షాన, బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిలు పొన్నాల తిరుపతి రెడ్డి, సిరికొండ శ్రీనివాస్ కోరారు.

నేటిధాత్రి

# యువతి యువకులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

మందమర్రి, నేటిధాత్రి:



రోడ్డు భద్రతపై మందమర్రి పోలీసుల క్రియాశీలక అడుగులు: యువతతో 'రోడ్డు భద్రతా కమిటీ' ఏర్పాటు మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ ఒక ముఖ్యమైన అవగాహన సదస్సును నిర్వహించింది. ముఖ్యంగా యాపల్, అంగడి బజార్, మేదరి బస్తి ప్రాంతాల్లో తరచుగా జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. యాపల్ ప్రాంతంలో జాతీయ రహదారి (ఎన్.హెచ్)రోడ్డు పై జరుగుతున్న ప్రమాదాలు నాలుగు నెలల్లోనే నాలుగు–ఐదు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడంపై అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఈ సదస్సును యాపల్ ప్రాంతంలోనే నిర్వహించడం జరిగింది.

## అవగాహన అంశాలు:

ఈ సదస్సులో పోలీసులు రహదారి భద్రత ప్రాముఖ్యత, ట్రాఫిక్ నియమ నిబంధనలు, తప్పనిసరిగా సీట్‌బెల్ట్ మరియు హెల్మెట్ వాడకం గురించి వీడియోలు, ఛాయాచిత్రాల (ఫోటోల) ద్వారా ప్రజలకు వివరించారు.




## యువతకు ప్రత్యేక సూచనలు:

పిల్లలకు వయస్సు పూర్తి కాకుండా వాహనం నడపడం చట్టరీత్యా నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. డ్రైవింగ్‌కు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పక పాటించాలని, ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని అధికారులు తెలిపారు.

## 'రోడ్డు భద్రతా కమిటీ' ఏర్పాటు:

ప్రజల్లో నిరంతర అవగాహన కల్పించడానికి, ప్రమాదాల నివారణకు కృషి చేయడానికి యాపల్ ప్రాంతంలో కొంతమంది యువతతో పోలీసులు ఒక 'రోడ్డు భద్రతా కమిటీ'ని ఏర్పాటు చేశారు. అందులో ముఖ్యులుగా అబ్బాస్, వనం నరుసయ్య, వెంకటరెడ్డి, సాంబమూర్తి, రాచర్ల రవి, రాజేశ్ చోట్టన్, రామ, సుజాత, సంగ్రతి సంతోష్, అంజయ్య లైన్‌మెన్, భూపెల్లి కానుకయ్య, శ్రీనివాసు ఈ కమిటీ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు.

## డి.సి.పి. ప్రసంగం:

కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల డి.సి.పి. మాట్లాడుతూ, రహదారి భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏ.సి.పి., మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, సి.ఐ., ఎస్.ఐ.లను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కొందరు వ్యక్తులు "రోడ్డు సరిగా లేక యాక్సిడెంట్ అయింది" అనడం లేదా మద్యం సేవించి నడిపిన వ్యక్తిని పట్టుకుంటే, "ప్రభుత్వమే వైన్ షాపులు బంద్ చేయించొచ్చు కదా" అంటూ చేసే వితండవాదం సరికాదని డి.సి.పి. స్పష్టం చేశారు. ఇటువంటి వితండవాద ధోరణిని మార్చడానికి, ప్రజల్లో బాధ్యత పెంచడానికి ఈ అవగాహన సదస్సులు ఉద్దేశించబడ్డాయని ఆయన వివరించారు.

## పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏ.సి.పి. రవికుమార్, మందమర్రి సి.ఐ. శశిధర్, ట్రాఫిక్ ఎస్.ఐ. రంజిత్, ఎస్.ఐ. రాజశేఖర్, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఐ) ప్రతినిధులు, మందమర్రి పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన మూల మలుపు... హెచ్చరిక బోర్డు ఏది...?

- ఇది కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా...! లేక అధికారుల నిర్లక్ష్యమా...?
- ప్రమాదాలు జరిగాకే హెచ్చరిక బోర్డులు పెడతారా...!
- ఆదమరిస్తే ఇక అంతే...!సరాసరి వాగులోకే...!

కేసముద్రం, నేటిధాత్రి:

కేసముద్రం మండలంలోని వెంకటగిరి గ్రామం నుండి కాట్రపల్లి గ్రామానికి పంచాయతీరాజ్ శాఖ నూతనంగా నిర్మించిన సరికొత్త తార్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగింది. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులలో మారుమూల ప్రాంతాల ప్రజల యొక్క రవాణాకు సౌకర్యార్థం కొరకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోడ్డు నిర్మాణ పనులు జరగగా రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా మూల మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని అటుగా వెళ్లే వాహనదారులు ఆరోపిస్తున్నారు. కొత్తగా నిర్మించిన రోడ్డు కావడంతో వాహనాలను స్పీడుగా దూసుకెళ్లే అవకాశాలు ఉన్నాయి కాబట్టి కొత్తగా ప్రయాణించే వాహనదారులకు అత్యంత ప్రమాదకరమైన మూలమలుపులను గమనించలేరని అలాంటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన మూలమలుపు వట్టి వాగు సమీపాన ఉన్నందున అలాంటి ప్రమాదకరమైన మూలమలుపు చోట అధికారులు ఎందుకు హెచ్చరిక మరియు మూలమలుపు సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు చిన్న బోర్డు ఏర్పాటు చేసినా కానీ ఆ బోర్డు మీద సింబల్ కుడి వైపు వెళ్లాలని సూచించే విధంగా లేదని అది కూడా ప్రమాదం పొంచి ఉండే ఎడమవైపు చూపియ్యడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని మండిపడుతున్నారు. అత్యంత ప్రమాదకరంగా ఉండే మూలమలుపు వద్ద రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి ఉన్నందున వాహనదారులు అదుపుతప్పితే సరాసరి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లోకి వాహనం దూసుకెళ్లే ప్రమాదం పొంచి ఉందని ట్రాన్స్‌ఫార్మర్ ప్రదేశంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, అత్యంత ప్రమాదకరమైన మూలమలుపు ఉందని సూచించే బోర్డులు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి మనుషుల ప్రాణాలు బలి కావాల్సిందేనా అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఎవరికి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ప్రమాదాలను అరికట్టే విధంగా ప్రమాద సూచికల బోర్డును ఏర్పాటు చేయాలని




అటుగా వెళ్లే వాహనదారులు కోరుకుంటున్నారు.

# జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ కి వినతి పత్రం అందించిన TUWJU యూనియన్ నాయకులు

- జిల్లా అక్రిడేషన్ కమిటీలో ఉర్దూ యూనియన్ నాయకులకు స్థానం కల్పించాలి అని మనవిలి
- న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలి
- అనుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్

జహీరాబాద్, నేటిధాత్రి:



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శనివారం రోజున సంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు డిపిఆర్ఓ ని కలిసి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ వినతి పత్రం అందించడానికి గల ముఖ్య ఉద్దేశం ఏంటంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ విలేకరులకు కూడా మండల స్థాయిలో అక్రిడేషన్ ఇవ్వాలి మరియు జిల్లాస్థాయిలో ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నాయకులను కూడా అక్రిడేషన్ కమిటీలో చేర్చాలి గతంలో



న్యాయస్థానం లో న్యాయపోరాటం చేసి న్యాయస్థానాలను కూడా ఉర్దూ విలేకరులు చేస్తున్న పోరాటం న్యాయదే అని భావించి తెలంగాణ హైకోర్టు కూడా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్లను జిల్లా మరియు రాష్ట్రంలో గుర్తించాలి అని తీర్పు ఇవ్వడం జరిగింది అందుకు ఆ తీర్పుని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని తెలంగాణ ఉర్దూ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పోరాటం చేశారు అందులో భాగంగా శనివారం రోజున జిల్లా కలెక్టర్ మరియు డిపిఆర్ఓ నీ కలిసి వినతి పత్రం అందించడం జరిగింది జిల్లా కలెక్టర్ కూడా అనుకూలంగా స్పందించి సంబంధించిన వారితో మాట్లాడి ఆమె ప్రాసెస్ లో ఉంది అని అతి త్వరలో కమిటీలో చేర్చేలాగా ప్రయత్నిస్తామని అనుకూలంగా స్పందించారు దీంతో సంతోషం వ్యక్తం చేసిన నాయకులు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆయుబ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ కరీం, ఉపాధ్యక్షుడు మహమ్మద్ మహమ్మద్ గౌసుద్దీన్ నిజామీ, జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జమీరుద్దీన్ నాయకులు వసీంగౌరీ, మహమ్మద్ అల్లావుద్దీన్ మహమ్మద్ ఫయాజ్ అహ్మద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# ప్రారంభానికే పరిమితమైన మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రం

- ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మచ్చ తెచ్చే విధంగా పిఎసిఎస్ నిర్వాకం.
- గోదాములు ఓపెన్ చేయడం లేదంటూ సాకు చెపుతున్న సొసైటీ సిబ్బంది
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు.

నర్సంపేట, నేటిధాత్రి:

మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు కేంద్రం వద్ద చెల్లించేందుకుగాను మార్క్ ఫెడ్ ద్వారా నర్సంపేట వ్యవసాయ ప్రాథమిక సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో గత నెల 22న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించగా అది నేటికీ ఆచరణకు నోచుకోలేదు. రైతులు మొక్కజొన్న కోసిన నాటి నుండి అకాల వర్షాలుతో అష్ట కష్టాలు పడుతూ వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ.. మొక్కజొన్నలను ఎండబెట్టగా ఆ రైతు కుటుంబాలు మార్కెట్ యార్డు వద్ద ఎప్పుడు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారో అని గత 20 రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. మొక్కజొన్నల కొనుగోళ్ల విషయంపై కొనుగోలు కేంద్ర నిర్వాహకులైన నర్సంపేట సొసైటీ సిబ్బందిని మొక్కజొన్నల కొనుగోలు అనంతరం వాటిని నిలువ పెట్టేందుకు గోదాములు తెరవడం లేదంటూ చుక్కలు చూపిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ ద్వారా మొక్కజొన్నల



కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అక్కడే మొక్కజొన్నలను ఆరబోసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన మహిళా రైతుతో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయించారు. ఐతే ప్రారంభం చేయించేటప్పుడు మహిళా రైతుతో మొక్కజొన్నలను గోనే సంచుల్లో నింపి కాంటా పెట్టినట్లుగా సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఫోటోలు దింపించుకొని పలు పత్రికలలో ,సోషల్ మీడియాలో ప్రచురణ చేసుకున్నారు. కానీ ప్రారంభం చేసి పది రోజులైనా ఆ మహిళా రైతు బాణోతు శాంత అనే కుటుంబం యొక్క మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కొనుగోలు చేయకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి మొక్కజొన్నలు అమ్ముకోవడం గమనార్హం. గత 20 రోజుల క్రితం నుండి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్నలు ఎండబెట్టుకున్నాం. వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ మార్క్ ఫేడ్ సహకారంతో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



ప్రారంభం చేయడంతో మాకు మంచి మద్దతు ధర వస్తుందని ఆశపడ్డాము. కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం అయినప్పడినుండి సొసైటి వాళ్ళను అడుగుతున్నాము. మొక్కజొన్నలు కొన్న తర్వాత వాటి స్టాక్ ( నిల్వ) చేయడానికి గోదాములు ఇవ్వడం లేదని అందుకు కొనుగోలు చేయడం లేదని నర్సంపేట సొసైటి సీఈఓ రాజు తెలిపారని దుగ్గొండి మండలం రేకంపెల్లి గ్రామానికి చెందిన గాదం లలిత అనే మహిళా రైతు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ నర్సంపేట నియోజకవర్గ రైతుల శ్రేయస్సు కోరే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం అక్కడికే పరిమితం కావడం ఎమ్మెల్యేకు తీరనిమచ్చ అని పలువురు రైతులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# గుండెపోటుతో ఆంధ్రప్రభ రిపోర్టర్ మృతి

- భౌతికకాయానికి నివాళిలు అర్పించిన భీంభరత్
- రాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

చేవెళ్ల, నేటిధాత్రి:



షాబాద్ మండలం తిర్మలపూర్ గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ రాములు శనివారం ఉదయం అకాల మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే రాములు స్వగ్రామానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, తమిల్లి రవీందర్ షాబాద్ సర్పంచ్, షాబాద్ ఎంపీటీసీ అశోక్, తొంట వెంకటయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుమలపురం శ్రీరామ్ రెడ్డి, బందయ్య దోస్వాడ సర్పంచ్ రాములు, తాళ్లపల్లి సర్పంచ్ పెంటయ్య, మద్దూరు మల్లేష్ సర్పంచ్, తదితరులు రిపోర్టర్ రాములు భౌతికకాయానికి నివాళిలు అర్పించారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో



- కాట సుధా శ్రీనివాస్ గౌడ్

పఠాన్‌చేరు, నేటిధాత్రి:

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వారాహి బ్యాంకెట్ హాల్ లో తులసి రెడ్డి గంటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

# భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి లక్ష పుష్పార్చన

పఠాన్‌చేరు, నేటిధాత్రి:



కార్తీకమాస ఏకాదశి సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి శనివారం నాడు లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. వచ్చే బుధవారం కార్తీక పౌర్ణమి దీపోత్సవం ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈవో శశిధర్, ఆలయ అర్చకులు ప్రహ్లాద్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వనపర్తి 15 అవార్డు బాలాంజనేయ గుడి దగ్గర సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



వనపర్తి, నేటిధాత్రి:

వనపర్తి పట్టణంలో పిసి రోడ్డు నిర్మాణం ప్రారంభమైందని 15వ వార్డ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు . శనివారం నాడు భూమి పూజ నిర్మాణం సిసి రోడ్ నిర్మాణం కార్యక్రమంలో పాపిశెట్టి శ్రీనివాసులు సాయి కుమార్ న్యాయవాది టి శ్రీనివాసులు దానల్ అభిషేక్ మున్నూరు సురేందర్ ముంత మన్యం సూర్య కుమార్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు అని బండారు కృష్ణ చెప్పారు

# జిల్లా కలెక్టర్ నెక్కొండలో పర్యటన



- పంట నష్టం, కూలిపోయిన గృహాల పై సమీక్ష
- రైతులకు ధైర్యం చెప్పిన కలెక్టర్

నెక్కొండ, నేటిధాత్రి:

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద శనివారం నెక్కొండ మండలంలో పర్యటించారు. వర్షాల ప్రభావంతో నష్టపోయిన పంటలను, కూలిపోయిన గృహాలను, గోడలను ఆమె స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెడ్లవాడ, పెట్టకాలు బొడు తండా, నాజీ తండా, గ్రామాల్లో పంటలను కలెక్టర్కు చూపించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కొమురయ్య తదితరులు. వెంకటాపురం, తోపనపల్లి గ్రామాల మధ్య తెగిపోయిన కల్వర్టులను పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూఈ కల్వర్టు గత సంవత్సరం కూడా ప్రమాదానికి గురైందని, ఆ సమయంలో తానూ అదే ప్రాంతాన్ని సందర్శించిన విషయాన్ని గుర్తుచేశారు. పంట నష్టం సర్వేను వేగంగా పూర్తి చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు రెండు రోజుల్లోగా సర్వే ముగించాలని ఆమె ఆదేశించారు. పంట కోతకు సిద్ధంగా ఉండి వర్షంతో నిటమునిగిన వరి పంటను ప్రభుత్వం బైల్ మిల్లుల ద్వారా కొనుగోలు చేయడానికి అనుమతించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అలాగే గ్రామాల్లో కూలిపోయిన గృహాలు, కూలిపోయిన ఇంటి గోడలపై రెవెన్యూ శాఖ సర్వే నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో యసం లావణ్య, ఎంపీడీవో కార్యాలయ సుపరింటెండెంట్ దయాకర్, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రై- ప్రైమరీ విద్యార్థుల అవగాహన పర్యటన

**అయినవోలు, నేటిధాత్రి:**



పాత్ ఫైండర్ పాఠశాల ప్రీ-ప్రైమరీ విద్యార్థులు శనివారం సమాజంలో ముఖ్యమైన సేవలపై అవగాహన కలిగించడానికి ఒక విద్యా పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూపర్ మార్కెట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్యాంక్ మరియు పెట్రోల్ బంక్ లను సందర్శించారు. సూపర్ మార్కెట్‌లో విద్యార్థులు నిత్యావసర వస్తువులు ఎలా కొనుగోలు చేస్తారు, బిల్లింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుంది అనే విషయాలను నేర్చుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, నర్సులు ప్రజలకు ఎలా సేవలు అందిస్తారో తెలుసుకున్నారు. బ్యాంకులో డబ్బును ఎలా ఆదా చేస్తారు, దాన్ని ఎలా భద్రపరుస్తారు అనే విషయాలను గమనించారు. చివరిగా పెట్రోల్ బంక్‌లో వాహనాలకు ఇంధనం ఎలా నింపుతారు, దాని ప్రాధాన్యత గురించి అవగాహన పొందారు. ఈ పర్యటన విద్యార్థుల్లో సామాజిక అవగాహనను పెంపొందించి, పాఠశాల పాఠ్యాంశాలను నిజజీవిత అనుభవాలతో అనుసంధానించేలా చేయడంలో సహాయపడింది అని ప్రిన్సిపాల్ సుభానోద్దీన్ వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కవిత, హైమావతి, నాగశ్రీ మరియు లక్ష్మి లు ఉత్సాహంగా, ఆనందంగా పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్



**మహదేవపూర్, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంని గ వివాహానికి హాజరై నూతన వధూవరులను శనివారం రోజున జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు ఆశీర్వదించారు. మండలంలోని టస్సర్ కాలనీ వాస్తవ్యులు మానం అరుణ రాజుకూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను దంపతులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం అశోక్, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంగని అశోక్, ఓబిసి మండల అధ్యక్షుడు మొండయ్య మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్దు రాలు మృతి

**వనపర్తి, నేటిధాత్రి:**



వనపర్తి పట్టణానికి చెందిన కృష్ణ క్లాత్ స్టార్ యజమాని దివంగత కూన బలరామయ్య సతీమణి శ్రీమతి లక్ష్మీ దేవమ్మ శనివారం నాడు మృతి చెందారు ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు పలువురు సంతాపం వ్యక్తం చేశారు

# చెత్తవేస్తే చర్యలు తప్పవు



▸▸ పరకాల కమిషనర్ కడారి. సుష్మ

**పరకాల, నేటిధాత్రి:**

పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ చెత్తను ఇష్టానుసారంగా చెత్తను పడవేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కమిషనర్ కె. సుస్మ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలు కాలనీలలో,వివిధ ప్రాంతాలలో,రోడ్డుపక్కన,కార్యలయాలు,భవన సముదాయాలు చెత్త రహిత ప్రాంతాలుగా ప్రకటించడం జరిగిందని,పురపాలిక పరిధిలో అన్నీ వీధులలో నిత్యం చెత్త సేకరణకై స్వచ్ఛ ఆటోలను ఏర్పాటు చేసి ఇంటింటి చెత్త సేకరించినప్పటికీ కొన్ని ప్రదేశాలలో,కొందరు వ్యక్తులు నిర్లక్ష్యంతో రోడ్లపై చెత్తను వేయడం జరుగుచున్నదని పలుమార్లు తెలియజేసిన కూడా వారిలో ఎలాంటి మార్పు రావడంలేదని ఇలాంటి చర్యలు మళ్ళీ పునరావృతం అయితే వారిపై పురపాలక చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన 'గస్టో'

▸▸ విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాల ప్రదానం

**పఠాన్‌చేరు, నేటిధాత్రి:**




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని స్పోర్ట్స్ డైరెక్టరేట్ నిర్వహించిన అంతర్-విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా ఉత్సవం, 2025-26, క్రీడాతత్వం, సమష్టికృషి, అజేయమైన క్రీడా స్ఫూర్తితో విజయవంతంగా ముగిసింది. ఇది కేవలం ఒక ఆటల పోటీలుగానే కాక, ఓర్పు, ఐక్యత, అవిశ్రాంతంగా రాణించాలనే తపనల పండుగగా సాగింది. ఉత్కంఠభరితమైన ప్రారంభ మ్యాచ్ నుంచి ఉత్సాహభరితమైన చివరి క్షణాల వరకు, టోర్నమెంట్ అద్భుతమైన విన్యాసాలు, ఉత్కంఠభరితంగా ఆయా క్రీడలను ప్రదర్శించడమే గాక, ఇందులో పాల్గొన్న వారందరిపై చెరగని ముద్ర వేసింది. ఈ టోర్నమెంటులో దాదాపు 60 విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు చెందిన 120కి పైగా క్రీడా జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి.గస్టో అంటే కేవలం గెలవడం, లేదా ఓడిపోవడం కాదని, ఇది పట్టుదల, స్నేహం, క్రీడల ద్వారా జీవితంలోని గొప్ప పాఠాలను నేర్చుకోవడంగా నిర్వాహకులు అభివర్ణించారు. జీవితంలోని ప్రతి రంగంలోనూ బృంద కృషి, అంకితభావం, క్రీడా. స్ఫూర్తి యొక్క విలువలను ముందుకు తీసుకెళ్లాలని వారు అభిలషించారు. ఇది విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య- క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి విజేతలకు క్రీడా ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

కబడ్డీ: విజేత సీఎంఆర్-జెక్. రెండో స్థానం గీతం త్రోబాల్: విజేత జీఎన్ఐటీఎస్, రెండో స్థానం గీతంబ్యాడ్మింటన్:
పురుషులు-సింగిల్స్ విజేత గీతం, రెండో స్థానం కేఎల్ యూ- హైదరాబాదు
పురుషులు-డబుల్స్: విజేత కేఎల్ యూ- హైదరాబాదు. రెండో స్థానం గీతం
మహిళలు-సింగిల్స్: విజేత సీబీఐటీ, రెండో స్థానం ఐపీఈ
మహిళలు-డబుల్స్: విజేత గీతం, రెండో స్థానం సీబీఐటీ
మిక్స్ డ్ డబుల్స్ విజేత ఐపీఈ, రెండో స్థానం వోక్సన్
టేబుల్ టెన్నిస్:




పురుషులు-సింగిల్స్ విజేత వీఎస్ఆర్ వీజేఐటీ, రెండో స్థానం బిట్స్ - హైదరాబాదు పురుషులు-డబుల్స్ విజేత బిట్స్-హైదరాబాదు, రెండో స్థానం ట్రిబుల్ ఐటీ-హైదరాబాదు మహిళలు-సింగిల్స్: విజేత జీఎన్ఐటీఎస్, రెండో స్థానం కేఎంసీఈ మహిళలు-డబుల్స్: విజేత కేఎంసీఈ, రెండో స్థానం జీఎన్ఐటీఎస్ మిక్స్ డ్ డబుల్స్ విజేత వీఎన్ఆర్ వీజేఐటీ, రెండో స్థానం గీతం.గస్టో - 2025-26ని మరపురాని అనుభవంగా మార్చడంలో సహకరించిన ప్రతి ఒక్కడికీ నిర్వాహకులు కృత్జతలు తెలియజేశారు. గస్టో-2027ను మరింత ఉన్నతంగా, సాటిలేని ఉత్సవంగా, క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించే సిసలైన వేదికగా నిలపాలని అభిలషిస్తూ, ఈ వేడుకలను ముగించయని తెలిపారు

# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నేతలు ఆర్థిక సాయం



▸▸ మెంథా తుఫాన్ కారణంగా భారీ వర్షానికి కూలిపోయిన ఇల్లు
▸▸ తక్షణమే బాధితునికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి
▸▸ బిఆర్ఎస్ నేత మాజీ వైస్ ఎంపీపీ తంపుల మోహన్ డిమాండ్

**అయినవోలు, నేటిధాత్రి:**

ఐనవోలు మండలంలో మొంతా తుపాన్ వల్ల ఐనవోలు గ్రామం లోని నిరుపేద కుటుంబమైన కందిక అనిల్ యొక్క ఇల్లు పూర్తిగా కూలిపోయింది. బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్ ఆధ్వర్యంలో వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఐనవోలు మండలంలో కేవలం కాంగ్రెస్ నాయకులే పంచుకుంటున్నారని పేదలకు ఇండ్లు రావట్లేదాని, ప్రజా పాలన అన్ని నమ్మించి ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందని ఏద్దేవా చేసాడు. ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని ఎమ్మెల్యే, మరియు కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపెల్లి చందర్ రావు, మాజీ సర్పంచులు ఉస్మాన్ ఆలీ, పల్లకొండ సురేష్, కంజర్ల రమేష్,మాజీ ఎంపీటీసీ కద్దురి రాజు,కో ఆప్షన్ మెంబెర్ గుంషావాలి, ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు, దేవేందర్,సొసైటీ డైరెక్టర్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ రమేష్, తీగల లక్ష్మణ్, మామిండ్ల సంపత్, తాటికాయల కుమార్,కాటబోయిన అశోక్, గడ్డం రఘువంశీ, చింత అశోక్, బరిగేల ఈసాక్, మొలుగురి బాబు, జన్ను రాజు,అశోక్, రాజేంద్ర ప్రసాద్, రాజిరెడ్డి, లింగారెడ్డి, రాజశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవనానికి వర్చువల్ గా శంకుస్థాపన

▸▸ తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్.
▸▸ ప్రతి పౌరుడికి న్యాయం అందిచడమే లక్ష్యం.

**ములుగు, నేటిధాత్రి:**



రాజ్యాంగంలోని 21 వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. ములుగు జిల్లాలో నిర్మించ తలపెట్టిన 10 ౦ 2 కోర్ట్ భవనానికి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరిడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్తకు ఉందని తెలిపారు. గట్టమ్మ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ జస్టిస్ ఎన్. రాజేశ్వర్ రావు హాజరైయారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. వి. పి.సూర్య చంద్ర కళా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ లు హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు.సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందిచదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపథ్యం వున్న ములుగు జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి శబరీష్, సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టీ. కన్నయ్య లాల్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల చారి, గవర్నమెంట్ ప్లీడర్ డి . రాంసింగ్ ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవాలి

▸▸ ఎం సిపిఐ(యు )పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమార్ స్వామి డిమాండ్




**కేసముద్రం, నేటిధాత్రి:**

శనివారం కేసముద్రం మండల కేంద్రంలో ఎం సిపిఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ బొల్లోజు రామ్మోహన చారి, అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో కామ్రేడ్ గోనె కుమారస్వామి ,మాట్లాడుతూ ఇటీవల కురిసిన మొంథా తుఫాను భారీ వర్షాలు వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు వేసిన వరి మొక్కజొన్న పత్తి మిర్చి తదితర వాణిజ్య పంటలు మరియు గొర్రెలు మేకలు ఇతర పశువులు ఇండ్లు కూలిపోయిన కుటుంబాలను మరియు మరణించిన కుటుంబాలను తక్షణమే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. రైతులకు గత యాసంగి పంటలకు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి నాలుగు నెలలు దాటిన ఇవ్వకపోవడం రైతులను మోసం చేసిన ప్రభుత్వం అవి ఇవ్వకుండానే ఖరీఫ్ వానకాలపు పంటలకు బోనసిస్తామని ప్రగల్బాల్ పలుకుతున్నారని రైతులు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపినారు. ఇప్పటికైనా వెంటనే బోనస్ రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తడిసిన ధాన్యం మొక్కలు తదితర వాటిని కొనుగోలు చేయుటకు ముందుకు వచ్చి పంటలకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వలన గ్రామపంచాయతీ పాలకవర్గాలకు ఎన్నికలు జరగకపోవడం వలన గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని కేంద్రం నుంచి గ్రామాలకు రావలసిన నిధులు సుమారు 2,800 కోట్ల రూపాయలు రాకుండా పోయినాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వం స్థానిక ఎన్నికలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తక్షణమే జరపాలని డిమాండ్ చేశారు, నవంబర్ 19న ఇందిరా పార్కు దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.నల్గొండ జిల్లాకు చెందిన మాజీ పార్లమెంటు సభ్యులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పోరాటం వలన సాధించిన శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ కు బి.యన్.రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ, ఎం సిపిఐ యూ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి( యు) పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, జిల్లా నాయకులు నూకల ఉపేందర్, కటకం బుచ్చిరామయ్య, బొల్లోజు రామ్మోహనాచారి, తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజల వద్దకే ప్రజా పాలన వస్తుంటే జీర్ణించుకోలేని బిఆర్ఎస్!"



▸▸ అర్హులైన పేదలకు ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు వస్తున్నాయి బిఆర్ఎస్ ప్రతిపక్ష హోదాలో ఉండి పనికిరాని విమర్శలు చేస్తోంది
▸▸ కాంగ్రెస్ పార్టీ అయినవోలు గ్రామ అధ్యక్షులు బరిగెల భాస్కర్

**అయినవోలు, నేటిధాత్రి:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేరువ అవుతూ ప్రజా పాలనను నేరుగా గ్రామస్థాయికి తీసుకెళ్తున్న సందర్భంలో, టిఆర్ఎస్ నేతలు అసహనం వ్యక్తం చేయడం దురదృష్టకరం అని కాంగ్రెస్ పార్టీ ఐనవోలు గ్రామ అధ్యక్షులు బరిగెల భాస్కర్ విమర్శించారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అంటే ఇదేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపిస్తోంది ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తూ ప్రతి గ్రామంలో అధికారులను అందుబాటులో ఉంచుతోంది. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు అధికారులు, నేతలను కలవడం కూడా కష్టమయ్యేది. ప్రజలకు చేరువైన పాలన జీర్ణించుకోలేక టిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇళ్ల పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పునరుద్ధరించి ప్రతి గ్రామానికి మంజూరు చేసింది. బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చిందే లేదు మాటలతో ప్రజలను మభ్య పెట్టినారు తప్ప వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఒకరి కూడా డబుల్ బెడ్ రూమ్లు ఇయ్యలేదు. రెండు దఫాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిలిపేసిన రేషన్ కార్డుల ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసి నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. దీనితో నిరుపేద ప్రజలు ప్రభుత్వ పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని భాస్కర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని అమలు చేసి రైతుల భారాన్ని తగ్గించిందని బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు దఫాలుగా వాయిదా వేసి రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఫలితంగా అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంట్‌ను నిరంతరంగా అందిస్తోంది. బిఆర్ఎస్ పాలనలో రాత్రి వేళల్లో మాత్రమే కరెంట్ ఇచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి ప్రతి కుటుంబానికి ఆర్థిక ఉపశమనం అందించింది. బిఆర్ఎస్ పాలనలో మహిళల పేరు మీద ప్రచారం మాత్రమే, కానీ సదుపాయాలు లేవు. కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేసింది. బిఆర్ఎస్ కాలంలో పేపర్ లీకులు, వాయిదాలు, నిరుద్యోగుల నిరసనలు మాత్రమే జరిగాయని ఎద్దేవా చేశారు. పెన్షన్ సామాజిక భద్రత కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని పెంచి కొత్త అర్హులను చేర్చుతోంది. బిఆర్ఎస్ పాలనలో కొత్తగా ఎవరినీ చేర్చలేదు, పాతవారిని కూడా తొలగించారు. విద్య విద్యార్థుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థి రుణ సాయం వంటి పథకాలను బలపరుస్తోంది. బిఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని ఇకనైనా ప్రజా ప్రభుత్వం విమర్శలు మానుకొని సజావుగా సాగుతున్న పాలనకు బాధ్యత గల ప్రతిపక్ష హోదాలో ఉండి సహకరించాలని ఆయన కోరారు.

# సమాచార హక్కు పరిరక్షణ సమితి మహబూబాద్ జిల్లా కోఆర్డినేటర్ గా గణపారపు హరిబాబు

**మరిపెడ, నేటిధాత్రి:**



సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ గా గణపారపు హరిబాబు ని నియమిస్తూ సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా గణపారపు హరిబాబు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గురుతర బాధ్యత అప్పగించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకునే విధంగా నా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలియజేస్తూ మీకు మరియు ఈ సంస్థకు ఎలాంటి అవరోధాలు కలగకుండా సంస్థ యొక్క అభివృద్ధికి తోడ్పడుతూ అన్ని వేళలా అందుబాటులో ఉంటానని,సంస్థను ముందుకు తీసుకెళ్తానని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాను. నన్ను నియమించి నందులకు జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ నా ఎన్నికకు సహకరించిన, సెక్రటరీ జనరల్ ధర్మరాజు,రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి కి, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గాడిపల్లి మధు కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# ప్రజా శాంతికి భంగం కల్గించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

▸▸ సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ

**సిరిసిల్ల, నేటిధాత్రి:**



తల్వార్ల తో శాంతి భద్రతలకు విఘాతం కల్గించి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు, రిమాండుకి తరలింపు. వారి వద్ద నుండి మూడు తల్వార్లు స్వాదీనం చేసుకున్నారని వివరాలు వెల్లడించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ... సిరిసిల్లలోని సుందరయ్య నగర్ సిక్కువాడకు చెందిన ముగ్గురు వ్యక్తులు బుర్హాని నర్సింగ్, రాజేష్ సింగ్,బురాని గోపాల్ సింగ్ లు తల్వార్లు(పెద్ద కత్తులు) పట్టుకొని రోడ్డు మీదికి వచ్చి భయంకరంగా అరుస్తూ వారిలో వారు ఒకరిపై ఒకరు దాడి చేసుకొంటూ చుట్టూప్రక్కల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రజా శాంతికి భంగం కల్గించిన అట్టి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కి తరలించనైనదని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఇన్స్పెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులకు నిధుల మంజూరు

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**




క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మత్తుల కొరకు నిధులు మంజూరు అయినట్టు చెన్నూరు ఎమ్మెల్యే,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. డబుల్ బెడ్రూం ఇళ్లకు రోడ్లు, నీటి సరఫరా, ప్లంబింగ్,అవసరమైన ఇతర మరమ్మత్తుల కొరకు నిధులు మంజూరు చేయించినట్లు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తక్షణం సదుపాయాలు అందేలా చొరవ తీసుకుంటున్నామని, త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్లల్లోకి వెళ్లేలా అన్ని రకాల సదుపాయాలు అందేలా చూస్తామని అన్నారు.

# అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం



▸▸ పట్టణ బీజేపీ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్

▸▸ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

▸▸ అసత్య ఆరోపణలు మానుకోవాలి

**సిరిసిల్ల, నేటిధాత్రి:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారము భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ నిరసనలో భాగంగా కార్యకర్తలు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంటేనే నరనరానా దేశభక్తి భావం నింపుకున్న పార్టీ అని అన్నారు. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యమిచ్చే పార్టీ అని అన్నారు. రేవంత్ రెడ్డి చేసినటువంటి వాక్యాలు సైనికుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరికీ ఆపరేషన్ సిందూర్ గూర్చి వివరంగా తెలుసు మన వైమానిక దాడిలో పాకిస్తాన్ ఎయిర్ బేస్ అలాగే తీవ్రవాదుల స్థావరాలను కూకటి వేళ్ళతో తీసేసిన మన వాయుసేన గొప్పతనం దేశ ప్రజలకే కాదు ప్రపంచ దేశాలకు కూడా తెలిసిన విషయమేనని అన్నారు. అలాంటి మన సైన్యం గొప్పతనాన్ని చులకన చేసి మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరత్ గా దేశ ప్రజలకు, మన భారతదేశ సైన్యానికి క్షమాపణ చెప్పాల్సిందేనని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అంటేనే ముందు నుండి దేశభక్తి భావనలేని పార్టీ అలాంటి వారికి రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కులేదని అన్నారు. ఇలాంటి చవకబారు ఆరోపణలు ఇంకోసారి చేస్తే ఖబర్దార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. అలాగే ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా నిలిచి నిరసన తెలపడం గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ప్రజల స్వాభిమానాన్ని దెబ్బతీసే చర్యలపై బీజేపీ మరింత ప్రగల్భంగా పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ మ్యాన రాంప్రసాద్,ల్యాగాల బాలయ్య,పట్టణ ఉపాధ్యక్షుడు అంకారపు రాజు, ప్రధాన కార్యదర్శి కొండ నరేష్,అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, దూడం సురేష్, నరసయ్య, మురళి, సూరం వినయ్, రజనీకాంత్, గాలి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# తుఫాన్ బీభత్సం... చేతికొచ్చిన పంట నీటిలో!

**నెక్కొండ ,నేటిధాత్రి:**





కౌలు రైతు మధు పొలాల తుఫాన్ బీభత్సానికి వరి పంట పూర్తిగా నేలమట్టం కావడంతో బోరున విలపించారు. నెక్కొండ మండలంలోని దీక్షకుంట గ్రామం పరిధిలో తుఫాన్ బీభత్సం రైతాంగాన్ని కృంగదీస్తోంది. పంటలు కోతకు సిద్ధంగా ఉండగా ఎగసిన వర్షాలు, ఉధృతమైన గాలులు రైతుల కష్టాన్ని ముంచేశాయి. స్థానిక కి కొందరి భూములను మధు 18 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగుచేశారు. చేతికొచ్చిన పంట తుఫాన్ కొట్టుకుపోవడంతో ఆయన కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. "నిత్యం పొలంలోనే ఉండి మా కుటుంబం జీవనాధారంగా సాగుచేసిన పంట క్షణాల్లో నాశనమైందని. ఇది మా కష్టజీవులపై ప్రకృతి చేసిన తీవ్ర దెబ్బని ప్రభుత్వం మా కుటుంబ పరిస్థితిని గమనించి తక్షణ సాయం చేయాలి" అని మధు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి విలయతాండవానికి మధు కుటుంబం సహా అనేకమంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ బాధను గమనించి వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టం వాటిల్లిన పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పర్యటన...

**వరంగల్, నేటిధాత్రి:**



మండలల్లోని సోమారం, ఇల్లంద,కట్ర్యాల గ్రామాలల్లో మొంథా తుఫాన్ ప్రభావంతో అత్యధిక వర్షపాతం నమోదు అవడమే కాకుండా అధిక సంఖ్యలో రైతులు పండించే పంటలు వరి, పత్తి దెబ్బతిని రైతులు నష్టపోగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు క్షేత్ర స్థాయిలో రైతుల పంట పొలాల్లోకి వెళ్లి పరిశీలించి వారికి తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన ఎకరానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం నేరుగా వారి అకౌంట్స్ లల్లో పడేలా అధికారులు పారదర్శకంగా పని చెయ్యాలని కోరారు. కౌలు రైతులకు కూడా సహాయం అందించాలని సీఎం తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకులు చోటు వలి,పోశాల వెంకన్న,అక్బర్,యూత్ నాయకుడు కుల్లా యాకాంతం,రాజు,రహీం,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# పంట నష్టం రైతులకు పారదర్శకంగా చెల్లించాలి

▸▸ పంటల భీమ అమలు చేయాలి

**నడికూడ, నేటిధాత్రి:**



భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో ప్రత్తి పంట దెబ్బతిందని,పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేసి రైతులకు తక్షణం ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు డిమాండ్ చేశారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ,ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పత్తి పంటలకు గణనీయమైన నష్టం వాటిల్లిందని తెలిపారు. సాధారణంగా ఎకరాకు 8–9 క్వింటాళ్ల దిగుబడి రావాల్సిన చోట ఈసారి 4 క్వింటాళ్లకూ తగ్గి రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. వర్షాల ప్రభావంతో పత్తి నాణ్యత పడిపోవడంతో రైతులు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ఎంఎస్ పి కంటే తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. భారీ వర్షాల కారణంగా పత్తి సహా అన్ని పంటలకు జరిగిన నష్టాన్ని విపత్తు నిర్వహణ నిధుల (డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫండ్స్)పరిధిలో చేర్చి,పంట నష్ట వివరాలను రైతు వారీగా,పంట వారీగా అంచనా వేసి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి వర్షాల బారిన పడిన ప్రతి రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని,కనీసం వచ్చే రబీ సీజన్ నుంచైనా రాష్ట్రంలో పంటల భీమా పద్ధతి అమలు చేయాలని రైతు రక్షణ సమితి తరఫున వరికెల కిషన్ రావు డిమాండ్ చేశారు.

# విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కి రూపాయలు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

**ములుగుటౌన్, నేటిదాత్రి:**



ములుగు జిల్లాలో ఈరోజు దేవగిరి పట్టణంలో ధరావత్ రవీందర్ 42 సంవత్సరాల వయసు కల కార్మికుడు దేవగిరిపట్నం గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ పనిచేస్తూ ఈరోజు చెత్త సేకరిస్తున్న సమయంలోనే గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది అతడికి ఇద్దరు చిన్న పిల్లలు భార్య అతనిపై ఆధారపడి జీవిస్తారు కనుక ధరావత్ రవీందర్ కి రూపాయలు 10 లక్షల ఎక్స్గ్రేషియా పంచాయతీరాజ్ శాఖ నుండి చెల్లించి ఆ కుటుంబంలో ఎవరికైనా ఉద్యోగం చేసే అవకాశం కల్పించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు ప్రకటన ద్వారా కోరారు

# వార్షిక తనిఖీ ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పీ



▸▸ స్టేషన్ అధికారి, సిబ్బంది పని తీరు బాగుంది.. :

▸▸ స్టేషన్ పరిసరాల శుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్ పరిశీలన..

▸▸ వార్షిక తనిఖీలలో భాగంగా రాయికోడ్ పోలీసు స్టేషన్, హద్నూర్ సర్కిల్ కార్యాలయాలను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పి.

**జహీరాబాద్, నేటిధాత్రి:**

జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు తేది: 01.11.2025 నాడు రాయికోడ్ పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ రాయికోడ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ గారితో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది కిట్ ఆర్టికల్స్, సీజ్ చేసిన క్రైమ్ వెహికిల్స్ ను తనిఖీ చేస్తూ తగు సూచనలు చేయడం జరిగింది. స్టేషన్ రికార్డ్ లను తనిఖీ చేస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇన్వెస్టిగేషన్ లో సందేహాలుంటే.. ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. నేరాలు జరిగిన ప్రాంతాలను స్టేషన్ పార్ట్–%××% మ్యాప్ లో నమోదు చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్" గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. స్టేషన్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ షీటర్ లను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచి, తరుచూ తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి సాగు, రవాణ, ప్రభుత్వ పంపిణీ బియ్యం (పి.డి.ఎస్ రైస్) అక్రమ రవాణా జరగకుండా ముమ్మర వాహనాల తనిఖీ నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారి ఆయా గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తు సమాచారాన్ని, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని అన్నారు. సైబర్ నేరాల అదుపునకు విద్యాసంస్థలలో, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, డైల్ –100 కాల్స్ కు బ్ల్యూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది త్వరితగతిన స్పందించి, నేరాస్థలానికి చేరుకోవాలని, త్వరగా ఘటన స్థలానికి చేరుకోవడం వలన నేరం తీవ్రతను తగ్గించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. స్వచ్ఛంధంగా సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని ఎస్.హెచ్.ఓ సూచించడం జరిగింది. స్టేషన్ రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరు బాగుందని, ఎస్.హెచ్.ఓ చైతన్య కిరణ్, సిబ్బందిని ఎస్పి గారు అభినందించారు. ఈ వార్షిక తనిఖీ లలో భాగంగా ఎస్పి గారి వెంబడి జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, ఇన్స్పెక్టర్ హన్మంతు లు ఉన్నారు.

# పదవీ విరమణ పొందిన ఎంపిడిఓను సన్మానించిన గ్రామస్తులు



ఎంపిడిఓ ను కలిసి ఘనంగా సన్మానించి,శాలువా పూలదండలతో,శుభాకాంక్షల తెలిపిన మల్లక్కపేట గ్రామస్తులు

**పరకాల,నేటిధాత్రి**

పట్టణంలో పరిషత్ అభివృద్ధి అధికారిగా సేవలందించిన పెద్ది ఆంజనేయులు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా పట్టణంలోని గణపతి కళాశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశ కార్యక్రమంలో మల్లక్కపేట గ్రామస్తులు ఎంపిడిఓ ను కలిసి ఘనంగా సన్మానించి,శాలువా పూలదండలతో,శుభాకాంక్షలతో వీడ్కోలు పలికారు. గ్రామ ప్రజలు,పంచాయతీ కార్యదర్శులు,ఇతర స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంపీడీఓ సేవలకు కృతజ్ఞత వ్యక్తం చేశారు. ఎంపీడీ ఓ ఆంజనేయులు వంటి అధికారుల సేవలను గుర్తుచేసి,వారి పాలనా కాలంలో గ్రామ అభివృద్ధికి చేసిన పని ప్రశంసనీయమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో కారోబార్ గ్రామ కారోబార్ వెనుకమూరి ఆనందరావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిక్క పోలు,అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా బీసీసీఐ ప్రపంచ కప్పులో భారతదే విజయం..

▸▸ మహిళా జట్టు విజయం సాధించాలని కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్న క్రీడాకారులు..

▸▸ ఇదే స్ఫూర్తితో మరింత మంది భారత జట్టులో ఆడగలరని ఆశిస్తున్నాం..

▸▸ ఏసీఏ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్..

▸▸ సెమీఫైనల్స్ లో శ్రీచరణి అద్భుత బౌలింగ్ రాష్ట్రానికి గర్వకారణం..



**తిరుపతి, నేటిధాత్రి:**

ఉమెన్స్ బిసిసిఐ క్రికెట్ వరల్డ్ కప్ సెమీఫైనల్స్ లో ప్రత్యర్థి ఆస్ట్రేలియా జట్టుపై ఘనవిజయం సాధించి ఫైనల్స్ కు చేరుకున్న భారత మహిళా జట్టు నేడు జరిగే ఫైనల్ మ్యాచ్లో కూడా తప్పక విజయం సాధిస్తుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసిఏ) జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్) ధీమ వ్యక్తం చేశారు. శనివారం అలిపిరి శ్రీవారి పాదాల చెంత మహిళా భారత జట్టు ప్రపంచ కప్ ఫైనల్స్ లో విజయం సాధించాలని ఏసీఏ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా క్రికెట్ విజయ్ మాట్లాడుతూ బీసీసీఐ నిర్వహించిన ఉమెన్స్ వరల్డ్ కప్ మ్యాచ్లలో ఐదు మ్యాచ్ లు విశాఖపట్నంలో జరిగేందుకు ఏసిఏ అధ్యక్షులు కేసునేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సాన సతీష్ బాబు ఎంతో కృషి చేశారన్నారు. అందులో మన మహిళా భారత జట్టు ఎక్కువ మ్యాచ్లు విశాఖపట్నంలో ఆడటం నిజంగా గొప్ప విషయం అన్నారు. అందులో భాగంగా విశాఖపట్నంలో ఆడేందుకు వచ్చిన మహిళ క్రికెట్ జట్టుకు రాష్ట్ర మహిళ క్రికెట్ క్రీడాకారులు, వారి కుటుంబ సభ్యులు ఎంతగానో ఆదరించి గ్రౌండ్లో వారికి మరింత ఉత్సాహాన్ని అందించడం శుభపరిణామం అన్నారు. భారతదేశ ప్రజల ఆశీర్వాదంతో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్స్ మ్యాచ్ లో 338 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించి భారత మహిళా జట్టు ఫైనల్స్ చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహంతో ఫైనల్ మ్యాచ్ లో కూడా భారత మహిళా జట్టు తప్పక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారత మహిళల జట్టు విజయం రాష్ట్ర మహిళా క్రికెటర్లలో ఎంతో ఉత్సాహాన్ని పెంచిందని, రానున్న రోజులలో ఆంధ్ర రాష్ట్రం నుంచి మరింత మంది మహిళలు భారత జట్టులో తప్పక ఆడగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సెమీఫైనల్ మ్యాచ్ లో 4.9 ఎకానమీతో కీలకమైన రెండు వికెట్లు సాధించి భారత విజయంలో కీలక పాత్ర పోషించిన కడపకు చెందిన శ్రీ చరణి అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలియజేశారుఅందులో భాగంగానే నేడు ఏసీఏ, ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలిపిరి శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత కొబ్బరికాయలు కొట్టి మొక్కుకోవడం జరిగిందన్నారుఅనంతరం జిల్లా క్రికెట్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారత మహిళా జట్టు వరల్డ్ కప్ ఫైనల్స్ లో విజయం సాధిస్తుందని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస మూర్తి, కార్యదర్శి సతీష్ కుమార్ యాదవ్, జాయింట్ సెక్రటరీ హరిప్రసాద్, మెంబర్లు మార్కండేయులు, సత్య శ్రీనివాస్, దివాకర్, నరసింహ, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మధుబాబు,మధు రాయల్, కోచ్ లు చిన్నబాబు, అనిత, చంద్రిక, ఉమెన్స్ క్రికెటర్స్ జ్యోతి, రెడ్డమ్మ, సీనియర్ క్రికెటర్లు కిరణ్, రమణ, కపిల్, వాసుదేవ రెడ్డి, టీఎస్ ప్రసాద్, నవీన్,ఉమాశంకర్, పెద్ద సంఖ్యలో మహిళా క్రికెటర్లు,మెన్స్ క్రికెటర్లు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా శాంతికి భంగం కల్గించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు



▸▸ సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ

**సిరిసిల్ల, నేటిధాత్రి:**

తల్వార్ల తో శాంతి భద్రతలకు విఘాతం కల్గించి ప్రజలను భయ భ్రాంతులకుగురిచేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు, రిమాండుకి తరలింపు. వారి వద్ద నుండి మూడు తల్వార్లు స్వాదీనం చేసుకున్నారని వివరాలు వెల్లడించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ఈసందర్భంగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ...సిరిసిల్లలోని సుందరయ్య నగర్ సిక్కువాడకు చెందిన ముగ్గురు వ్యక్తులుబుర్హాని నర్సింగ్, రాజేష్ సింగ్,బురాని గోపాల్ సింగ్ లు తల్వార్లు(పెద్ద కత్తులు) పట్టుకొని రోడ్డు మీదికి వచ్చి భయంకరంగా అరుస్తూ వారిలో వారు ఒకరిపై ఒకరు దాడి చేసుకొంటూచుట్టూప్రక్కల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రజా శాంతికి భంగం కల్గించిన అట్టి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కి తరలించనైనదని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఇన్స్పెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 2-11-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 183 రూ॥ 6.00




# నేటిధాత్రి 9

NETI DHATHRI 9

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా

"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం

కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో

ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని

"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా

మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన

విధంగానే "నేటిధాత్రి 9"

" యూట్యూబ్ ఛానల్ " కూడా

ఆదరిస్తారని కోరుకుంటూ....






మీ

కట్టా శివ సుబ్రహ్మణ్యం

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444

మీ

కట్టా రాఘవేందర్ రావ్

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




# రీ-రిలీజ్ మూవీస్ జాబితాలో చేరబోతున్న 'ఆవారా'

ప్రస్తుతం ఇండస్ట్రీలో రీ-రిలీజ్ ట్రెండ్ నడుస్తోంది. గతంలో విడుదలై విజయం సాధించిన సినిమాలే కాదు... పరాజయం పాలైన సినిమాలను నిర్మాతలు రిలీజ్ చేసేస్తున్నారు. అయితే చిత్రంగా అప్పుడు పెద్దంత ఆదరణకు నోచుకోని చిన్న హీరోల సినిమాలు సైతం ఇప్పుడు ఏదో ఒక స్థాయిలో బజ్ క్రియేట్ చేస్తున్నాయి. కొన్ని సినిమాలు రిలీజ్ సమయంలో కంటే.. రీ-రిలీజ్‌లో ఎక్కువ వసూళ్ల రాబట్టి అదరహో అనిపిస్తున్నాయి. ఇలా రీ-రిలీజ్ సినిమాలు ఎంజాయ్ చేస్తున్నా సినీ లవర్స్‌కు ఇప్పుడు మరో గుడ్ న్యూస్ అందింది. మ్యూజికల్ హిట్‌గా నిలిచిన 'ఆవారా' చిత్రం రీ-రిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతోంది. కార్తీ, తమన్నా హీరోహీరోయిన్లుగా నటించిన 'ఆవారా' సినిమాను ఎన్. లింగుస్వామి డైరెక్ట్ చేశారు. 2010లో వచ్చిన ఈ మూవీ మ్యూజికల్ బ్లాక్ బస్టర్ అయ్యింది, సాంగ్స్ యూత్‌ను కట్టిపడేశాయి. ఇప్పటికీ ఈ సాంగ్స్ వినపడుతూనే ఉంటాయి. ఈ చిత్రం ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 'ఆవారా'ను నవంబర్ 22న తిరిగి రిలీజ్ చేస్తున్నారు. మరి కార్తీ అభిమానులు, తమన్నా అభిమానులు ఈ సినిమాను ఇప్పుడెంతగా ఆదరిస్తారో చూడాలి.




# ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ.. స్టన్నింగ్‌గా శర్వానంద్ బైకర్ గ్లింప్స్



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి శర్వా 36. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి బైకర్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ.. ఇటీవలే టైటిల్ లుక్ కూడా విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మేకర్స్ బైకర్ గ్లింప్స్ షేర్ చేశారు.

ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ కట్ చేసిన గ్లింప్స్ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది.

మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉ ండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ మరోసారి మూవీ లవర్స్‌కు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది.

ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. శర్వా 36లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో నటిస్తుండగా.. బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.

# ఫియర్‌లెస్.. మాస్ లుక్ అదిరింది.

రామ్‌చరణ్ , జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న చిత్రం 'పెద్ది' . బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. మొదటి పాటను త్వరలో విడుదల చేయనున్నారు. అయితే తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ లుక్‌ను విడుదల చేశారు. ఇందులో జాన్వీకపూర్ అచ్చియమ్మగా కనిపించనుంది. ఫైర్స్ అండ్ ఫియర్‌లెస్ అంటూ రెండు పోస్టర్‌లను విడుదల చేశారు.

మొదటి పోస్టర్‌లో జాన్వీ కపూర్ గ్రామీణ అమ్మాయిగా సంప్రదాయ దుస్తులు, ఆభరణాలతో కళ్లజోడు ధరించి జీప్‌పై నిలబడి జనసమూహానికి ఆత్మవిశ్వాసంతో అభివాదం చేస్తూ కనిపిస్తున్నారు. మరో పోస్టర్‌లో మైక్ ముందు నిలబడి ఉన్నారు. మొదటి పోస్టర్ చూస్తుంటే గ్రామంలో జరిగే వేడుకలా అనిపిస్తోంది. రెండవ పోస్టర్‌లో ఆమె లుక్ చూస్తే ఆమె ధైర్య సాహసాలు, స్వభావం బలంగా కనిపిస్తున్నాయి. ఈ రెండు పోస్టర్లు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మకంగా సమర్పిస్తున్నాయి. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ. ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది.




# మాస్ జాతర థియేటర్లలో సందడి

## రవితేజ మాస్ జాతరలో ఆ ఇద్దరు కమెడియన్లు మిస్.. రన్‌టైం ఎంత ట్రిమ్ చేశారంటే..?

టాలీవుడ్ యాక్టర్ రవితేజ నటించిన మాస్ జాతర థియేటర్లలో సందడి చేస్తున్న విషయం తెలిసిందే. సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్ట్ చేసిన ఈ మూవీలో రవితేజ రైల్వే పోలీసాఫీసర్‌గా నటించాడు. అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది.

మొదట ఈ చిత్రంలో కమెడియన్స్ సత్య, గెటప్ శ్రీను నటిస్తున్నట్టు ఇప్పటికే ప్రమోషనల్ పోస్టర్ల ద్వారా తెలియజేశారు. అయితే ఫైనల్ కట్ వచ్చే సరికి మాత్రం వారి సన్నివేశాలు మిస్సయ్యాయి. ముందుగా మేకర్స్ 160 నిమిషాల రన్‌టైం ప్లాన్ చేశారట. అయితే ఆ తర్వాత ఈ నిడివిని 144 నిమిషాలకు ట్రిమ్ చేశారు.

రవితేజ ఎంటర్‌టైనింగ్ స్టైల్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే సత్యలాంటి పర్‌ఫెక్ట్ కామిక్ స్టైల్ ఉన్న కమెడియన్ సన్నివేశాలుంటే సినిమాకు మరింత ప్లస్ అయ్యేదనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంతకీ మేకర్స్ ఫైనల్ కట్‌లో





సత్య, గెటప్ శీను సీన్లు ఎందుకు ట్రిమ్ చేశారనేది సస్పెన్స్ నెలకొంది.

ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కించారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు.

# ఉస్తాద్ భగత్ సింగ్ సెట్స్‌లో.. పార్థీబన్‌కు హరీష్ శంకర్ స్పెషల్ గిఫ్ట్

పవన్ కల్యాణ్ నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్టులో ఒకటి ఉస్తాద్ భగత్ సింగ్ . హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఈ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీలో పాపులర్ తమిళ నటుడు పార్థీబన్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. అయితే ఇందులో పార్థీబన్ పార్ట్‌కు సంబంధించిన షూటింగ్ పూర్తయింది. తన చివరి షూటింగ్ సందర్భంగా హరీష్ శంకర్ పార్థీబన్‌కు స్పెషల్ మెమొంటోను అందజేశాడు. తనకు హరీష్‌శంకర్ అందించిన ప్రత్యేకమైన బహుమతి చూసి ఇంప్రెస్ అయ్యాడు పార్థీబన్. అభిమానులకు గబ్బర్ సింగ్ లాంటి మరో బ్లాక్ బస్టర్ ఇవ్వబోతున్నాడని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్‌లో తనదైన మ్యానరిజంతో



సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# ఆరోగ్య ధాత్రి

## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.
ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునానా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.
ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

## వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.
కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.
ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉ ంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.
అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# తినరో భాగ్యము.. తర్బూజ!


ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.
అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

### వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

### పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

### అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**
**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**
**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**
**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**
**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**
**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**
**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.
ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉ ండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.
ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.
కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# మేమున్నాం ఆదుకుంటాం!





- ●ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో సీఎం కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాయిని.
- ●సమ్మయ్యనగర్, కాపువాడ, పోతన రోడ్డు ప్రాంతాల పరిశీలన...
- ●వరదల్లో ప్రాణనష్టం జరిగిన చోట రూ. 5 లక్షల పరిహారం.
- ●ఇల్లు మునిగిన వారికి ప్రతి ఇంటికి రూ. 15 వేలు.
- ●కలెక్టర్లు స్వయంగా ఫీల్డ్ విజిట్స్ చేయాలి.
- ●ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాల వివరాలను కలెక్టర్లకు అందజేయాలి.





## వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని పర్యటన..

హన్మకొండ, నేటిధాత్రి:
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టానికి గురైన ప్రాంతాలను ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండ సురేఖ, శ్రీ పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు పాల్గొన్నారు. మొదటగా ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో స్వాగతం పలికారు. అనంతరం వాహనంలో 53వ డివిజన్ సమ్మయ్యనగర్, 10వ డివిజన్ కాపువాడ, 11వ డివిజన్ పోతన రోడ్డు ప్రాంతాలను సందర్శించి, వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి నష్టపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తరువాత సీఎం హనుమకొండ సమీకృత కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారులతో వరద ప్రభావంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టంపై ప్రతి శాఖ నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల వివరాలను కలెక్టర్లకు అందజేయాలని కోరారు. తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం సంభవించిందని తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని పేర్కొన్నారు. తాత్కాలిక పరిష్కారాలకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించాలి అని ఆదేశించారు. సమన్వయం లోపిస్తే సమస్యలు పెరుగుతాయని హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "నాలాల కబ్జాలను తొలగించాల్సిందే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు" అని సీఎం స్పష్టం చేశారు. పది మందికోసం పదివేలమందికి నష్టం జరగకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. వరదలు తగ్గిన వెంటనే శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వరదల్లో ప్రాణనష్టం జరిగిన చోట రూ. 5 లక్షల పరిహారం అందించనున్నట్లు తెలిపారు. పంటనష్టం, పశు నష్టం అయిన రైతులకు తగిన పరిహారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఇసుక మట్టితో నష్టపోయిన రైతులకు అంచనాలు వేసి సహాయం అందించాలన్నారు. ఇళ్లు మునిగిన వారికి ప్రతి ఇంటికి రూ. 15 వేలు ఇవ్వాలని, నిరాశ్రయులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించే అంశాన్ని పరిశీలించమని అధికారులను ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. "ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి లేదు. ఫీల్డ్‌లో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి పని చేయాలి," అని తెలిపారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ ఘటనలు సాధారణమవుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టర్లు స్వయంగా ఫీల్డ్ విజిట్స్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి ప్రజల సమస్యలను నేరుగా విన్నారు, పలు సూచనలు, ఆదేశాలు అధికారులకు ఇచ్చారు.

## ఆపరేషన్ సిందూర్ 2.0 కు సిద్ధంగా ఉన్నాం

### పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది

భోపాల్, నేటిధాత్రి:
అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు. సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు. భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

## శబరిమల ఆలయంలో బంగారం దొంగతనం


### మాజీ ఇవోను అరెస్ట్ చేసిన క్రమ్ బ్రాంచ్ పోలీసులు

తిరువనంతపురం, నేటిధాత్రి:
శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో బంగారం తాపడం పేరుతో జరిగిన మోసం కేసులో అధికారులు మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుధీశ్ కుమార్‌ను శనివారం అరెస్టు చేశారు. 2019లో శబరిమల ఈవోగా సుధీశ్ బాధ్యతలు నిర్వర్తించారు. తిరువనంతపురంలో క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేపట్టి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అయ్యప్ప స్వామి వద్ద ఉన్న ద్వారపాలకుల విగ్రహాల సమాచారాన్ని దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. బంగారు తాపడం ఉన్న ద్వారపాలకుల విగ్రహాలను.. కాపర్ షీట్లుగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించినట్లు మాజీ ఈవోపై ఆరోపణలు ఉన్నాయి. ద్వారపాలకుల విగ్రహాల తాపడం కోసం వాటిని ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టికి అందజేశారు. వాస్తవానికి ఆ విగ్రహాలకు 1998లో గోల్డ్ ప్లేటింగ్ జరిగింది. అయితే మళ్లీ 2019లో ఆ విగ్రహాలను ఈవోగా ఉన్న సుధీశ్ వాటిని ఉన్నికృష్ణన్‌కు అందజేశారు. ఆ విగ్రహాలను రాగితో ప్లేటింగ్ చేసి ఉన్నట్లు చూపించి, వాటిని ఉన్న బంగారాన్ని మాజీ ఈవో తీసుకెళ్లినట్లు ఈ కేసులో ఆరోపణలు వచ్చాయి. శబరిమల మాజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బీ మురారి బాబును కూడా ఈ కేసులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మాజీ ఈవో కుమార్‌ను జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు.

## దారిద్ర్యరహిత రాష్ట్రంగా కేరళ



- ●అత్యంత దుర్భర పేదరిక నిర్మూలన
- ●వివిధ కార్యాక్రమాల ద్వారా దీనిని సాధించాం
- ●కేరళ అవరణ దినోత్సవం సందర్భంగా సిఎం ప్రకటన
- ●అసెంబ్లీలో విజయన్ ప్రకటన...నిరసనగా విపక్షం వాకౌట్



తిరువనంతపురం, నేటిధాత్రి:
దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలిపారు. 4,394 కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రతిపక్షాలు పినరయి విజయన్ ప్రకటనను తప్పుబట్టాయి. ప్రభుత్వం తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించాయి. ప్రతిపక్ష నేత సతీశన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన భారీ మోసం అని విమర్శించారు. ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు. నవంబర్ 1న కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం శాసనసభలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఓ చారిత్రాత్మక ప్రకటన చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 నిబంధన కింద కేరళను తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా విజయన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'ఒక శతాబ్దం క్రితం జరిగిన జాతీయోద్యమం నుంచి పుట్టుకొచ్చిన ఆలోచన నుండే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో.. దానిని సాధించడానికి దీర్ఘమైన, తీవ్రమైన పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాల ఫలితమే ఐక్య కేరళ ఏర్పడింది. మలయాళీల కల సాకారమైంది. ఐక్య కేరళ ఆవిర్భవించి నేటికి 69 సంవత్సరాలు. కానీ ఈ సంవత్సరం కేరళ అవతరణ దినోత్సవం కేరళ ప్రజలకు, ఒక నవ యుగానికి ప్రారంభంలాంటిది. కేరళను భారతదేశంలోనే మొట్టమొదటి తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా మార్చడంలో మనం విజయం సాధించాము. ఈరోజు జరుపుకునే అవతరణోత్సవం ఓ చారిత్రాత్మకం. చరిత్రలో ఒక స్థానాన్ని ఏర్పర్చుకుందని అన్నారు. శాసనసభ అనేక చారిత్రాత్మక చట్టాలు, విధాన ప్రకటనలకు సాక్ష్యంగా నిలిచింది. నవ కేరళ సృష్టిలో మరో మైలురాయిని గుర్తించే సమయంలో అసెంబ్లీ ఇప్పుడు సమావేశ మైంది. 2021లో కొత్త మంత్రిత్వశాఖ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో తీవ్ర పేదరికన నిర్మూలన ఒకటి. శాసనసభ ఎన్నికల సమయంలో.. ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన వాగ్దానాలలో ఒకదాన్ని నెరవేర్చడానికి ఇది నాంది కూడా. స్థానిక స్వపరిపాలన శాఖ నాయకత్వంలో, కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో కేవలం రెండు నెలల్లో తీవ్ర పేదరికంలో నివశిస్తున్న కుటుంబాలను గుర్తించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రయత్నంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుటుంబశ్రీ కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, అధికారులు సహా ఇతరులు కూడా భాగస్వాములయ్యారు. ఈ పక్రియలో ప్రజాభాగస్వామ్యం కనిపించింది. మొదటగా వడక్కంచెరి మునిసిపాలిటి, అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచయతీలలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ఆ తరువాత రాష్ట్రం మొత్తానికి విస్తరించాం. సమాజంలో అన్ని వర్గాల నుండి తీసుకున్న సమిష్టి అభిప్రాయాలు, సూచనల ద్వారా లబ్దిదారుల కుటుంబాలను గుర్తించి చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించాం అని విజయన్ అసెంబ్లీలో అన్నారు. అయితే తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా కేరళను సిఎం ప్రకటించడంపై ప్రతిపక్షాలు విమర్శించాయి. ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు ఇది మోసం అని మండిపడ్డారు. ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలపై సిఎం విజయన్ స్పందించారు. ప్రతిపక్షనేత వ్యాఖ్యలు అప్రస్తుతమని విజయన్ తోసిపుచ్చారు. దీనిపై ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో అర్థంకావడం లేదని అన్నారు. ఇది ఒక చారిత్రాత్మకమైన ప్రకటన. ప్రపంచానికి తెలియజేయడానికి అసెంబ్లీలో ప్రకటించాం. ప్రతిపక్షనేత వి.డి సతీశన్ దానిని మోసం అనే అంటారు. ఎందుకంటే అది అతనికి అలవాటు అని సిఎం అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వం తాను నెరవేర్చగల వాగ్దానాలను మాత్రమే చేస్తుంది. చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తుంది. ఇప్పుడు ఇప్పటికే సాధించిన వాటిని నిలబెట్టుకోవడానికి చర్యలు తీసుకుంటాము అని విజయన్ పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు.. చారిత్రాత్మక ప్రకటన చేసిన రోజున.. నేడు ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించడాన్ని పార్లమెంటు వ్యవహారాల మంత్రి ఎం.బి రాజేష్ విమర్శించారు. ఇది చరిత్రలో నిలిచిపోతుంది. చరిత్ర ప్రతిపక్షాన్ని దోషులుగా ప్రకటిస్తుంది అని అన్నారు.

## తుఫాన్ భాధితులను వదిలేస్తే ఎలా?





డెస్క్, నేటిధాత్రి:
చెరువులు, నాలుల కబ్జాకు గురవుతున్నాయని స్వయంగా ప్రకటిస్తున్న పాలకులు అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాకోరులను ప్రభుత్వాలే రక్షిస్తూ గడుసు మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు తలచుకుంటే కబ్జారాయుళ్లను తొలగించడం నిముషంలో పని. హైడ్రా చేస్తున్న పనిని అంతటా చేయించే బాధ్యత ఉందా లేదా అన్నది సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో వరదనష్టం సందర్భంగా కబ్జాలపై వ్యాఖ్యలు చేసిన సిఎం, అందుకు తగ్గట్లుగా ప్రణ్యాళిక సిద్దం చేసి చిత్తశుద్దిని చాటాలి. ఉత్పాతాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా సాయం ప్రకటించడం, అందరినీ ఆదుకున్నామని చెప్పడంతో సరిపెట్టేస్తున్నారు. ఇల్లు మునిగిని వారికి 15 వేలు పరిహారంగా తెలంగాణ సిఎం ప్రకటించారు. ఈ డబ్బుతో ఏం వస్తుందో అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి చెబితే బాగుండేది. దెబ్బతిన్న ఇళ్లను, రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ ప్రకటించడం లేదు. ఆక్రమణలను తొలగించాలన్న దానికి కూడా ప్రణాళిక లేదు. అలాగే ఎపిలో తుపాన్‌లో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు సర్టిఫికెట్లు ఇచ్చారు. అధికారులు పనిచేయడం వారి విధి. జీతాలు తీసుకుంటున్నారు. అయినా వెన్నుతట్టి ప్రోత్సహిం చాల్సిందే. ఇదే సమయంలో గ్రామాల వారీగా నష్టపోయిన వారి లెక్కలు తీసుకుని ఆదుకుంటే బాగుంటుంది. ఎందుకంటే తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు సామాన్యుల జీవితాలు చిగురుటాకులా వణికిపోతు న్నాయి. వీరిని ఆదుకోవాలి. ఆదుకునే వరకు మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలి. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్నప్పుడు బాధితులను అన్ని విధాల ఆదుకోవడమే అత్యంత ముఖ్యం. తుఫాన్ గండం గడిచింది కనుక గ్రామాల వారీగా తెలుగు రాష్ట్రాల్లో బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలి. పంటలను ఎంతమేరకు నష్టపోయారో లెక్కలు వేయాలి. ఎకరా పంటకు ఎంతపెట్టుబడి పెట్టారో గుర్తించాలి. అన్నదాతల విషయంలో అలసత్వం తగదు. తాజా మొంథా తుపాన్ కారణంగా వ్యవసాయం ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కోస్తాతో పాటు తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ చూసినా నీట మునిగిన పైర్లు కనపడుతున్నాయి. గింజ పాలుపోసుకునే దశలో చోటుచేసుకున్న ఈ విపత్తుతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ఏ గ్రామానికి వెళ్లినా నిండా మునిగిపోయిన తమను ఆదుకోవాలంటూ కన్నీటితో విజ్ఞప్తులు చేస్తున్న అన్నదాతలే కనిపిస్తున్నారు. కొబ్బరి, అరటి తోటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కూడా రాష్ట్రంలో అమలులో లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం తన వాటా కట్టకపోవడంతో ఈ పథకం ఆగిపోయింది. అలాగే మత్స్యకారులు తుపాన్ వల్ల దాదాపు వారం రోజులుగా వేట ఆగిపోయింది. ఉవ్వెత్తున ఎగిసిన అలల కారణంగా తీరంలో కట్టిఉంచిన బోట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు ఉధృతికి కొట్టుకుపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రొయ్యల రైతులు కూడా భారీగా నష్టపోయారు. సహాయ శిబిరాల్లో చేతిలో పెట్టే కొద్దిపాటి మొత్తం బాధితుల కన్నీరు తుడవడానికి ఏమాత్రం చాలదు. బాధితులకు సత్వర సాయం అందించాలి. ఈ మేరకు అవసరమైన ఎన్యూమరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. కేంద్రం నుండి ప్రకృతి విపత్తు సాయం ఇతోధికంగా అందేట్లు చూడాలి. ప్రధాని, ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడితే చాలదు. నిధులు మంజూరు చేసి ఆదుకోవడంలో కేంద్రం ఉదారంగా ముందుకు రావాలి. పంటనష్టపోయిన రైతులను పెద్ద మనసుతో ఆదుకోవాలి. గతంలో పెనుతుపానులు, వరదలు వచ్చినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాయం కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సారి కూడా వట్టిమాటలతో సరిపెట్టకుండా పూర్తిసాయాన్ని తక్షణమే విడుదల చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ముందుగానే అంచనా వేసినట్లుగానే మొంథా అల్లకల్లోలం సృష్టించింది. ప్రత్యేకించి కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ తీవ్ర ప్రభావం చూపినప్పటికీ, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వం రూపొందించాల్సి ఉంది. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం ఒక సానుకూల పరిణామం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది తుపాన్ బాధితులుగా మారినట్లు, 76 వేల మందికి పైగా పునరావాస శిబిరాలకు తరలించినట్టు, తుపాన్ కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. పెనుగాలుల హెచ్చరికల నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మంత్రుల వరకు మారథాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశర చేశారు. రెవిన్యూ, విద్యుత్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్‌వాడీ, పారామెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎంఎల్‌ఏలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు కూడా బాధిత ప్రజల వద్దకు వెళ్లడం, వారి కష్ట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం మంచిదే. అయితే ఇదే చొరవతో ఇప్పుడు బాధితుల కన్నీళ్లు తుడవాలి. సామాన్యుల నుంచి రైతుల వరకు అనేకులు తీవ్రంగా నష్టపోయారు. వారిని గుర్తించి ఆదుకోవడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.



## కార్తీక ఏకాదశితో ఆలయాల్లో రద్దీ

యాదగిరిగుట్ట, నేటిధాత్రి:
కార్తిక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మహా విష్ణువు ఆలయాల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణ్యా మారుమోగాయి. యాదగిరిగుట్టతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. దీనిని చిలుకు ఏకాదశి కూడా అంటారు. దీంతో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని అన్న వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. యాదాద్రితో పాటు రత్నగిరి, నగరంలోని టిటిడి వెంకటేశ్వ రాలయాలు, పాతబస్ ఈ



రంగనాథ ఆలయంలో రద్దీ కనిపించింది. శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, చిన్నదూగం కూడలిలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకునేందుకు కోటబొమ్మాళి, జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమదాలవలస మండల ప్రాంతాల్లోనూ విష్ణు, శివ ఆలయాల్లో ఏకాదశి సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. కార్తిక ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో సుమారు కిలోమీటర్ పొడవునా బారులు తీరారు. కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999